ఈనాడు
మెదక్
ఆదివారం 31 డిసెంబరు 2017 16 పేజీలు

నిఘా లోపం.. అక్రమాలకు ఊతం!



- దారి మళ్లుతోన్న సిలిండర్లు
- వ్యాపార అవసరాలకు రాయితీ గ్యాస్ వినియోగం

న్యూస్‌టుడే, మెదక్, చేగుంట



మెదక్‌లోని ఓ హోటల్‌లో అక్రమంగా వినియోగిస్తున్న రాయితీ సిలిండర్‌పై గోనె సంచి కప్పేశారిలా..

పర్యవేక్షణ లోపం, నిఘా కొరవడటంతో రాయితీ గ్యాస్ పక్కదారి పడుతోంది. గృహ అవసరాలకు వినియోగించాల్సిన సిలిండర్‌లను అక్రమంగా వ్యాపారాలకు వాడుతున్నారు. పౌర సరఫరాల శాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా పరిధి రామచంద్రాపురం నుంచి విజిలెన్స్ అధికారులు వచ్చి... దాడులు చేసి అక్రమ సిలిండర్‌లను పట్టుకోవడం గమనార్హం. జిల్లాలో మొత్తం 13 గ్యాస్ ఏజెన్సీలు ఉండగా 1,55,917 కనెక్షన్‌లు ఉన్నాయి. గృహ, వ్యాపార అవసరాలకు వేర్వేరు సిలిండర్‌లు ఉంటాయి. ప్రభుత్వం రాయితీతో సరఫరా చేసే 14 కిలోల సిలిండర్‌లను కేవలం ఇళ్లలో మాత్రమే వినియోగించాలి. వ్యాపారాలకు సంబంధించి ప్రత్యేక సిలిండర్‌లు ఉంటాయి. వాటి ధర ఎక్కువగా ఉండటంతో వ్యాపారులు అక్రమ మార్గాల్లో పొందుతున్నారు. కొన్ని ఏజెన్సీల నిర్వాహకులు, సిలిండర్‌లు సరఫరా చేసే ఆటోవాలాలు అక్రమార్జనకు అలవాటుపడి వ్యాపారులకు ఇస్తున్నారు. జిల్లా కేంద్రం మెదక్, రెవెన్యూ డివిజన్ కేంద్రాలు నర్సాపూర్, తూప్రాన్‌తోపాటు చేగుంట, రామాయంపేట, ఆయా మండలాల్లోని కొన్ని హోటళ్లు, అల్పాహార కేంద్రాలు, మిఠాయి దుకాణాలలో కమర్షియల్ సిలిండర్లు వినియోగిస్తున్నారు.

పరిశ్రమల్లో...

తూప్రాన్, మనోహరాబాద్, చేగుంట, చిన్నశంకరంపేట మండలాల పరిధిలోని పలు పరిశ్రమల్లో వివిధ అవసరాల కోసం గ్యాస్ అవసరం ఉంటుండగా వారు సైతం



ఇటీవల చేగుంటలో అధికారులకు పట్టుబడ్డ రాయితీ సిలిండర్లు

నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమల్లో పనిచేసే ఇతర రాష్ట్రాల కార్మికులు చిన్న పరిమాణంలో ఉన్న సిలిండర్‌లు వాడుతున్నారు. దీంతో కొందరు దుకాణదారులు పెద్ద సిలిండర్‌ల నుంచి గ్యాస్‌ను చిన్నవాటిలో నింపి విక్రయిస్తున్నారు.

వాహనాలకు..

పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పలువురు కార్లను గ్యాస్ ఆధారంగా నడిచేలా మార్చుకుంటున్నారు. గ్యాస్ వాడేందుకు అనుమతి పొందడంతోపాటు, ఎల్‌పీజీ నింపే బంకుల్లో మాత్రమే కార్లలో గ్యాస్ నింపుకోవాలి. జిల్లాలో అలాంటి బంక్‌లు అందుబాటులో లేకపోవడంతో కార్లలో సిలిండర్‌లు ఏర్పాటు చేసుకున్నవారందరూ అక్రమ మార్గాల్లో గ్యాస్ నింపించుకుంటున్నారు. మెదక్‌తోపాటు ప్రధాన పట్టణాలు, మండల కేంద్రాల్లో పలువురు రాయితీ సిలిండర్ల నుంచి కార్లలో గ్యాస్ నింపుతున్నారు. ఇది అక్రమం కావడమేకాక ప్రమాదకరం. గ్యాస్ నింపే క్రమంలో ప్రమాదం జరిగితే ప్రాణానికి ముప్పు కలుగుతుంది. ఈ ప్రక్రియను అడ్డుకునే వారు లేకపోవడంతో దందా యథేచ్ఛగా సాగుతోంది.

ఏజెన్సీలోనే...

గురువారం రాత్రి చేగుంటలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం గదిలో అక్రమంగా నిల్వ ఉంచిన 148 ఖాళీ సిలిండర్లను విజిలెన్స్

మిగతా 7లో



ఎగిసింది... ఐఐటీ కీర్తిపతాక

- సామాన్యులకు ప్రయోజనం చేకూర్చేలా ఆవిష్కరణలు
- ముగ్గురు ఆచార్యులకు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు
- జాతీయ స్థాయిలో పరిశోధక విద్యార్థుల ప్రతిభ
- ఈ ఏడాదే పదో వసంతంలోకి అడుగిడిన విద్యాసుమం

ఈనాడు, మెదక్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు 2017 అన్ని విధాలా కలిసొచ్చింది. కీలక పరిశోధనలకు వేదిక కావడంతోపాటు ముగ్గురు ఆచార్యులు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు సొంతం చేసుకున్నారు. 2008లో స్థాపించిన ఈ విద్యాసుమం ఈ ఏడాది పదో వసంతంలోకి అడుగుపెట్టింది. పరిశోధక విద్యార్థులూ అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో ప్రతిభ చాటి ఐఐటీ ఖ్యాతిని ఇనుమడింపజేశారు. ప్రధానంగా సమాజం ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు తమ ఆవిష్కరణల ద్వారా పరిష్కారం చూపేలా ప్రయోగాలు సాగిస్తున్నారు. క్రమంగా అంకుర సంస్థలూ తమ ఉత్పత్తులను మార్కెట్లోకి తెస్తున్నాయి. సౌరశక్తి వినియోగించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షకులుగా ప్రతి ఒక్కరూ మారే అవకాశం ఉందనే సందేశాన్ని 'ప్యూర్‌ఎనర్జీ' అంకుర సంస్థ తమ ఉత్పత్తుల ద్వారా చాటుతోంది. 'అధ్యాయన్' పేరిట బృందంగా ఏర్పడిన విద్యార్థులు ప్రభుత్వ

మిగతా 7లో

చోరీలు.. ప్రమాదాలు తగ్గాయి 2

ఆ'వేదన' 3

'గొర్రె'..గోస.. 'అక్రమ' ధ్యాస..!

- ఈనెల 23వ తేదీన రాత్రి 146 రాయితీ గొర్రెలను లారీలో తరలిస్తుండగా దుబ్బాక మండలం పెద్దచీకోడు సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. వ్యాపారులు కమ్మరపల్లి, అచ్చుమాయపల్లిలో లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేశారు. దీంతో అమ్మినవారు, వ్యాపారులపై కేసు నమోదైంది.
- కొన్ని రోజుల కిందట హుస్నాబాద్ అంగట్లో 37 రాయితీ గొర్రెలను విక్రయిస్తున్న ముగ్గురు లబ్ధిదారులతోపాటు ఇద్దరు వ్యాపారుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
- గజ్వేల్ నియోజకవర్గంలో 1121 గొర్రెలు మృతి చెందాయి. రవాణా సమయంలో 41, వాతావరణం ఇతర కారణాలతో 193, వ్యాధులతో 887 చనిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

దొడ్డిదాటిన రవాణా

మృత్యువాత పడుతున్న జీవాలు

ఇరు జిల్లాల్లో ఇదీ పరిస్థితి

ఈనాడు డిజిటల్, మెదక్



లారీలో గొర్రెలు



ఈ నెల 23న దుబ్బాకలో పట్టుబడిన గొర్రెలు తరలిస్తున్న లారీ

జిల్లాలో 'గొర్రె'కు గోస తప్పడం లేదు. ఏదో రకంగా ప్రయాస ఎదురవుతూనే ఉంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో లొసుగులు వెలుగు చూస్తున్నాయి. ఈ పథకాన్ని ఆదర్శంగా నిలుపాలనే ఆశయానికి మచ్చ తెచ్చేలా సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. పథకం ఉద్దేశం పక్కదారి పట్టడంతోపాటు వాటి మరణాలు తరచూ కలవరపరుస్తున్నాయి. సిద్దిపేట జిల్లాలో 8269 లబ్ధిదారులకు ఒక్కో యూనిట్‌గా 21 గొర్రెల చొప్పున 1.73 లక్షల జీవాలను అందించారు. మెదక్ జిల్లాలోనూ 4143 మందికి సంబంధించి 87,003 గొర్రెలను అర్హులైన వారికి చేరువ చేశారు. అందినవాటిల్లో ఇప్పటికే చాలా చోట్ల దొడ్డిదాటిన కొందరు గొర్రెలను విక్రయిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. రాయితీ గొర్రెలను అందించిన తరువాత వాటి పర్యవేక్షణలో కనిపిస్తున్న లోపం వల్ల ఈ సమస్య నానాటికీ పెరుగుతోంది. ఇప్పటికే జీవాలను మేపుతూ జీవనం సాగిస్తున్న వారు మాత్రం విక్రయాల జోలికి వెళ్లడం లేదు. లాటరీ విధానం ద్వారా లబ్ధిదారుగా ఎంపికైన కొందరు.. వాటిని మేపేందుకు కష్టమనే భావనతో వ్యాపారులకు విక్రస్తున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే వేలాదిగా..

లబ్ధిదారులకు అందిన వాటిలో ఇరు జిల్లాల్లో కలిపి ఇప్పటివరకు 5695 గొర్రెలు మృతి చెందినట్లు అధికార గణాంకాలు చెబుతున్నాయి. సిద్దిపేట జిల్లాలో 3894 గొర్రెలు మృతి చెందగా, మెదక్ జిల్లా వ్యాప్తంగా 1801 చనిపోయాయి. ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చిన వాటిలో చాలా వరకు ఇక్కడి వాతావరణం పడకపోవడం... బీమా కోసం జీవానికి కుట్టే చెవి పోగు కారణంగా ఇబ్బంది కలిగి మృతి చెందినట్లు అధికారుల పరిశీలనలో తేలింది. పోగు కుట్టాక.. అది సక్రమంగా మానకపోవడం.. చికిత్స చేయించకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు గుర్తించారు. గ్రాసం కొరతతోపాటు ఇక్కడి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లబ్ధిదారులకు సరైన సలహాలు, సూచనల్ని అందిస్తే వీలైనంత వరకు

మిగతా 7లో

చోరీలు.. ప్రమాదాలు తగ్గాయి

పోలీసులు ప్రజలతో మమేకమైన ఫలితం.. ● వార్షిక నివేదిక వెల్లడించిన ఎస్పీ చందనా దీప్తి

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గతంతో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో నేరాల సంఖ్య తగ్గింది.. హత్యలు.. మహిళలకు సంబంధించిన నేరాలు... గొలుసు చోరీలు కూడా తగ్గటమే కాకుండా రికవరీ శాతం కూడా పెరిగింది. నిరంతర తనిఖీలు.. వాహన చోదకులకు కౌన్సిలింగ్‌తో రోడ్డు ప్రమాదాలు తగ్గించగలిగాం.. కీలక కేసులను ఛేదించగలిగాం.. ప్రజలతో మమేకం అవ్వడం వల్లే జిల్లాకు మంచి పేరు వచ్చిందని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అన్నారు. శనివారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. అంతకుముందు అదనపు ఎస్పీ నాగరాజుతో కలిసి విలేకరుల సమావేశంలో వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు చేరువయ్యేందుకు కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పల్లెనిద్ర, గ్రామరక్షక దళాలు, ఉద్యోగమేళా, రక్తదాన శిబిరాలు, క్రీడల నిర్వహణ, హరితహారం తదితర కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతి రోజూ మెదక్, తూప్రాన్ సబ్ డివిజన్లలో ప్రజలతో కనీసం ఆరు సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 372 గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యం చేసి గ్రామ రక్షక దళాలు ఏర్పాటు చేయడం ద్వారా చోరీలు తగ్గాయన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ చందనా దీప్తి



పాల్గొన్న పోలీస్ అధికారులు

పోలీసులకు గ్రేడింగ్

ఠాణాకు వచ్చే ఫిర్యాదిదారులతో మాట్లాడి.. విషయం తెలుసుకొని అవసరమైతే కేసు నమోదు చేసేలా సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారని ఎస్పీ తెలిపారు. ఆయా ఫిర్యాదుదారులు తాము ఇచ్చిన ఫిర్యాదు విషయంలో సంతృప్తికరంగా ఉన్నారా లేదా అనే వివరాలు తెలుసుకోవడానికి సంబంధిత ఫిర్యాదుదారుడి చరవాణికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటున్నాం. తద్వారా సిబ్బంది పనితీరును గుర్తించి వారికి గ్రేడింగ్ పాయింట్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

మూడేళ్లలో రోడ్డు ప్రమాదాలు

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2015	447	233	612
2016	446	224	648
2017	374	165	574

చోరీల కేసుల్లో ఆస్తుల రికవరీ

సంవత్సరం	కోల్పోయిన ఆస్తి, (రూ.లక్షల్లో)	రికవరీ (రూ.లక్షల్లో)	శాతం
2015	81.35	42.28	52
2016	136.00	51.59	38
2017	120.00	51.46	43

మహిళా సంబంధిత నేరాలు

సంవత్సరం	కేసులు
2015	283
2016	303
2017	288

హత్యలు..

2015	46
2016	47
2017	25

సీసీ కెమెరాలతో..

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని, అలాగే నేరం జరిగినపుడు వాటిని ఛేదించడానికి అవి దోహదం చేస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో పోలీస్ శాఖ తరఫున 63, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సహకారంతో 290 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కేంద్రంలో వాటి ఏర్పాటుకు ప్రభుత్వం రూ.35 లక్షలు మంజూరు చేసిందని, త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. రామాయంపేటలో ఎంపీ నిధులు రూ.10 లక్షలతో బిగిస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారులపై సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బ్యాంకులు, కాలనీలు, బంగారు దుకాణాల వద్ద కెమెరాల ఏర్పాటుకు ఆయా వర్గాల వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు.

త్వరలో సైబర్ ల్యాబ్ ఏర్పాటు

సైబర్ నేరాలకు సంబంధించి కేసులు ఛేదించేందుకు ఇప్పటివరకు హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని ఎస్పీ తెలిపారు. వచ్చే ఏడాది ప్రారంభంలో జిల్లా కేంద్రంలో సైబర్ ల్యాబ్ ఏర్పాటు కానుందని తద్వారా కేసులను సత్వరం ఛేదించడానికి అవకాశం కలుగుతుందన్నారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం..

జిల్లాలో ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని ఎస్పీ పేర్కొన్నారు. 2016లో 446 ప్రమాదాలు జరిగి 224 మంది మృతిచెందగా 2017లో 374 ప్రమాదాల్లో 165 మంది చనిపోయారని తెలిపారు. ప్రమాదాలు తగ్గడానికి పోలీసుల తనిఖీలు, జరిమానాలు విధించడం, వాహన చోదకులను చైతన్య పర్చడమేనని అన్నారు. అపహరణ కేసులు 2016లో 3 నమోదు అవగా 2017లో 17 నమోదయ్యాయని తెలిపారు. బాలికలను ప్రేమపేరిట తీసుకెళ్లడం అపహరణ కిందకే వస్తుందని, దాంతో వాటి సంఖ్య పెరిగిందన్నారు. విలేకరుల సమావేశంలో మెదక్, తూప్రాన్ డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రాంగోపాల్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువతి దుర్మరణం

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

పాపన్నపేట, న్యూస్‌టుడే: లారీ ఢీకొని యువతి మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం మండల పరిధి పొడ్చన్‌పల్లి తండా సమీపంలో మెదక్-బొడ్మట్‌పల్లి ప్రధాన రహదారిపై జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండల పరిధి లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన విద్యా చౌదరి(20) బంధువులైన పద్మ, శ్రావ్యలను ద్విచక్రవాహనంపై పొడ్చన్‌పల్లిలో దింపి వచ్చేందుకు వెళుతోంది. అదే సమయంలో ఎదురుగా అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. దీంతో ముగ్గురు కింద పడగా విద్య తలపై నుంచి లారీ ముందు చక్రం వెళ్లడంతో తల నుజ్జునుజ్జయి అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. వాహనంపై వెనక కూర్చున్న పద్మ, శ్రావ్యలు తీవ్రంగా గాయపడగా వారిని చికిత్స నిమిత్తం మెదక్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పాపన్నపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి విద్య మృత దేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మీనగర్‌కు చెందిన సురేష్ చౌదరి కూతురైన విద్య హైదరాబాద్‌లో ఉన్నత చదువు చదువుతోంది. కళాశాలకు సెలవులు కావడంతో గ్రామానికి వచ్చిన ఆమె ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

చిరుత దాడిలో రెండు దూడలు మృతి



సంఘటనా స్థలంలో వివరాలు సేకరిస్తున్న ఎఫ్ఆర్వో

తొనిగండ్ల (రామాయంపేట), న్యూస్‌టుడే: చిరుత దాడిలో రెండు దూడలు మృతిచెందిన ఘటన రామాయంపేట మండలం తొనిగండ్లలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన పెగడ సిద్దిరాములు అటవీ శివారులో తన వ్యవసాయ పొలం వద్ద రోజుమాదిరిగా గేదెలు, దూడలను కట్టి ఉంచాడు. ఆయనతో పాటు అతని తమ్ముడు ఎల్లం సైతం అటవి పందుల బారినుంచి పంటను కాపాడుకునేందుకు అక్కడే నిద్రించారు. శనివారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో చిరుత దాడిచేసి రెండు దూడలను చంపింది. పక్కనే కట్టి ఉంచిన గేదెలు అరుపులు విన్న అన్నదమ్ములు నిద్రలేచి కర్రలతో దాడి చేయడంతో చిరుత పారిపోయింది. విషయం తెలుసుకున్న రామాయంపేట ఎఫ్ఆర్వో విష్ణువర్ధన్‌రెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. పశువైద్యులు సుధాకర్ చనిపోయిన దూడలకు పంచనామా నిర్వహించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎఫ్ఆర్వో తెలిపారు. గతంలో కూడా ఇదే గ్రామానికి చెందిన అమ్మన్నగారి బాలయ్య, శ్రీనివాస్, ద్యాప మల్లేశం, మల్లయ్యలకు చెందిన దూడలు, గొర్రెలపై చిరుత దాడి చేసి చంపినట్లు గ్రామస్థులు తెలిపారు.

చలికి తట్టుకోలేక యాచకుడు మృతి

చిన్నశంకరంపేట: రైల్లో ప్రయాణికుల వద్ద యాచిస్తూ జీవనం సాగిస్తున్న ఓ యాచకుడు, ఆగి ఉన్న రైల్లో నిద్రించి చలికి తట్టుకోలేక మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి చిన్నశంకరంపేట మండలం మీర్జాపల్లి రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఎస్సై సాహూ నాయక్ కథనం ప్రకారం వివరాలు... మహబూబ్‌నగర్ జిల్లా బోయిలగూడెం గట్టు(ఎం)కు చెందిన తిమ్మప్ప(40) కొంతకాలంగా రైల్లో యాచక వృత్తితో జీవనం సాగిస్తున్నాడు. మృతుడి చొక్కా జేబులో లభించిన చిరునామా ఆధారంగా అతన్ని గుర్తించారు. మహబూబ్ నగర్ నుంచి ప్రతినిత్యం ఓ రైలు మీర్జాపల్లికి వచ్చి రాత్రి ఇక్కడే ఉండి తెల్లవారుజామున తిరిగి మహబూబ్ నగర్ వెళుతుంది. తిమ్మప్ప ఈ రైల్లోనే మీర్జాపల్లి వరకు బిక్షాటన చేస్తూ వచ్చి ఇక్కడ రైల్లో నిద్రించగా చలికి తట్టుకోలేక మృతిచెందారు. స్థానిక స్టేషన్ సిబ్బంది సమాచారంతో అర్ధరాత్రి ఘటనా స్థలానికి వచ్చి, కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు రైల్వే ఎస్సై సాహు నాయక్ తెలిపారు.

నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

జిల్లా రవాణా అధికారి గణేష్



వాహనాల ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న జిల్లా అధికారి గణేష్

నర్సాపూర్, న్యూస్‌టుడే: నిబంధనలు పాటించని వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి గణేష్ అన్నారు. శనివారం ఆయన నర్సాపూర్-మెదక్ మార్గంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు కొందరు నిబంధనలు పాటించడం లేదని, మద్యం తాగి వాహనం నడుపుతున్నారని, ఎలాంటి ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవడం లేదని వివరించారు. సత్వరం గమ్యం చేరుకోవాలని వేగంగా నడుపుతున్నారని చెబుతూ అలాంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనల ప్రకారం ముగ్గురు, లేక నలుగురుతో ప్రయాణించాల్సి ఉండగా 15-20 మందిని తీసుకెళుతున్నారని వివరించారు. పెద్ద శబ్దంతో పాటలు పెడుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో నర్సాపూర్‌లో ఫిట్‌నెస్, పర్మిట్ లేకుండా తిప్పుతున్న గిరిదీపం పాఠశాల బస్సును సీజ్ చేశామని చెప్పారు. పలు ఆటోల నిర్వాహకులకు జరిమానా విధించామన్నారు. ఏఎంవీఐ రుబీనా పర్వీన్ తదితరులున్నారు.

ఆగ్రహించిన సంకాపూర్ గ్రామస్థులు

అధ్వాన రహదారి తీరుపై గుడారం వేసి రాస్తారోకో ● పరిశ్రమలకు లారీలు వెళ్లకుండా అడ్డగింత



సంకాపూర్‌లో రోడ్డుపై టెంట్ వేసి బైటాయించిన గ్రామస్థులు




రాస్తారోకోతో నిలిచిన లారీలు

చేగుంట, న్యూస్‌టుడే: పరిశ్రమలకు భారీ లోడుతో లారీలు వెళుతుండటంతో రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. పలు చక్రాల లారీలు ఆ మార్గంలో వెళుతుంటే ఇళ్లలోకి భారీగా దుమ్ము చేరుతోంది. దీంతో రోగాల బారిన పడుతున్నామని ఆరోపిస్తూ నార్సింగి మండలం సంకాపూర్ గ్రామస్థులు ఆగ్రహించారు. 44వ జాతీయ రహదారి నుంచి చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్‌కు వెళ్లే దారిలో సంకాపూర్ వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకోకు దిగారు. అయినా అధికారుల నుంచి స్పందన రాకపోవటంతో అదే రోడ్డులో గుడారం వేసి శనివారం రాస్తారోకో నిర్వహించారు. దీంతో పరిశ్రమలకు వెళ్లే పలులారీలు నిలిచిపోయాయి. సంకాపూర్-ఖాజాపూర్ గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా దెబ్బతింది. గతంలో బీటీ రోడ్డుగా ఉండగా ప్రస్తుతం అదికాస్తా మట్టి రోడ్డుగా మారింది. కేవలం ఖాజాపూర్‌లో ఉన్న ఇనుప పరిశ్రమకు లారీలు వెళ్లడం వల్లే ఇలా మారిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో నుంచి లారీలు వెళుతున్న సమయంలో దుమ్ము మొత్తం ఇళ్లలోకి చేరుతోంది. తాగునీరు, ఆహారపదార్థాలపై దుమ్ము పడుతుండటంవల్ల ప్రజలు, పిల్లలు రోగాలబారిన పడుతున్నారు. ఈ మార్గంలో బీటీ లేక సీసీ దారిగా మార్చాలని గ్రామస్థులు కోరుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవటంలేదు. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అయినా ఎవరూ స్పందించక పోవడంతో రహదారిపై గుడారం వేసుకొని బైఠాయించారు. గ్రామస్థులకు సర్పంచి పోచయ్య సంఘీభావం తెలిపి రాస్తారోకోలో పాల్గొన్నారు. గ్రామంలో సీసీ దారి వేసి ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు లారీలను వెళ్లనివ్వమని భీష్మించారు. ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. విషయం తెలుసుకున్న ఆమె గ్రామంలోని తెరాస నాయకులకు చరవాణిలో మాట్లాడి పక్షం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు శాంతించి రాస్తారోకో విరమించారు.

ఆ'వేదన'

■ చలికి, చన్నీటికి వణికిపోతున్నాం...!
■ వసతి గృహాల విద్యార్థుల రోదన



ఎస్సీ వసతి గృహంలో ఇళ్ల నుంచి తెచ్చుకున్న రగ్గులు కప్పుకున్న విద్యార్థులు



చేగుంట బీసీ వసతిగృహంలో చిన్ననీటి ట్యాంకు వద్ద స్నానం చేస్తున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, మెదక్, చేగుంట, నర్సాపూర్, పాపన్నపేట, రామాయంపేట

న్యూస్‌టుడే ప్రత్యేక పరిశీలన

జిల్లాలో చలి పులి పంజా విసురుతోంది. రోజురోజుకు కనిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. 7.6 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదవుతుండటం జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అన్ని వసతులు ఉన్న ఇళ్లు, భవనాల్లో ఉన్న వారే చలి తీవ్రత భరించలేకపోతున్నారు. గది తలుపులు మూసుకుని, రెండు దుప్పట్లు కప్పుకున్నా వణుకు తగ్గడం లేదు. అలాంటిది చలి తీవ్రత బాగా ఉన్న తరుణంలో సరైన వసతులు లేని భవనాల్లో, చాలీచాలని, పలుచని దుప్పట్లు కప్పుకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం జిల్లాలోని సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఇలాంటి ఇబ్బందికర పరిస్థితినే ఎదుర్కొంటున్నారు. జిల్లాలోని 20 మండలాల పరిధిలో బాల, బాలికలవి కలిపి సాంఘిక సంక్షేమ వసతి గృహాలు 22, గిరిజన సంక్షేమ వసతి గృహాలు 8, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు 20 ఉన్నాయి. వీటన్నింటిలో కలిపి 4,300 మంది విద్యార్థులు ఉన్నారు. వసతి సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో విద్యార్థులకు ఇక్కట్లు మరింత పెరిగాయి. విద్యార్థులు నిద్రించే గదులకు తలుపులు, కిటికీలు సరిగా లేకపోగా, ప్రభుత్వం ఆయా సంక్షేమ శాఖల ద్వారా పంపిణీ చేసిన దుప్పట్లు పలుచగా, కురచగా ఉండటంతో రాత్రివేళ చలి తీవ్రతను భరించలేక గజగజ వణికిపోతున్నారు. చాలా మంది విద్యార్థులు చలితీవ్రత భరించలేక ఇళ్లనుంచి దుప్పట్లు తెచ్చుకున్నా కనిష్ఠ ఉష్ణోగ్రతలతో చలి ప్రభావం చాలా అధికంగా ఉండటం, తలుపులు, కిటికీలు సరిగా లేక గదులు శీతలంగా మారుతుండటంతో ఇబ్బంది పడుతున్నారు. ఇక ఉదయం పూట చన్నీటితోనే స్నానం చేయాల్సిన పరిస్థితి ఉండటంతో వారు పడుతున్న ఇబ్బంది చెప్పనలవి కాదు. ఎనమిది గంటల లోపు స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉండగా, అప్పటి వరకు వాతావరణం చాలా చల్లగా ఉండటం, ట్యాంకుల నుంచి వచ్చే నీరు మరింత చల్లగా ఉంటుండటంతో స్నానం చేసేందుకు జంకుతున్నారు. జిల్లాలోని వివిధ వసతి గృహాలను శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం 'న్యూస్‌టుడే' సందర్శించగా చలితీవ్రతతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను విద్యార్థులు ఏకరవు పెట్టారు. రాత్రివేళ భరించలేని చలి, ఉదయం చన్నీటి స్నానంతో చచ్చిపోతున్నామని ఆ'వేదన' వ్యక్తం చేశారు.



పాపన్నపేట సాంఘిక సంక్షేమ వసతిగృహంలో పల్చటి దుప్పట్లతో సతమతం అవుతున్న విద్యార్థులు

● చేగుంట బీసీ బాలుర వసతి గృహంలో గదులకు తలుపులు సరిగా లేవు. దీంతో దుప్పట్లు ఉన్నా విద్యార్థులు గజగజ వణికిపోతున్నారు. స్నానాలకు వేడి నీటి సదుపాయం లేదు. విద్యార్థులు ప్రతిరోజూ వసతి గృహం ఆవరణలోని మినీట్యాంకు వద్ద స్నానాలు చేస్తారు. ఉదయం పూట స్నానాలు చేసే సమయంలో నీరు చాలా చల్లగా ఉంటుండంతో స్నానాలు చేసేందుకు చాలా ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. ఈ వసతిగృహ విద్యార్థులు చలి తీవ్రత నుంచి ఉపశమనం కోసం ఉదయం, రాత్రిపూట చలి మంటలు వేసుకుంటున్నారు. ఎస్సీ వసతి గృహంలో కూడా విద్యార్థుల పరిస్థితి ఇలాగే ఉంది.



చేగుంట ఎస్సీ వసతి గృహంలో స్వెట్టర్లు ధరించి..

● నర్సాపూర్‌లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహం, ఎస్సీ బాలుర వసతి గృహంలో గదుల తలుపులు, కిటికీలు ధ్వంసమై ఉన్నాయి. దీంతో చల్లగాలి లోనికి వస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గదుల్లో ఉండే విద్యార్థులు చలి తీవ్రత భరించలేక తలుపులు, కిటికీలు బాగున్న గదుల్లోకి వెళ్లి పడుకుంటున్నారు. వారికి ఇచ్చిన దుప్పట్లు పలుచగా, కురచగా ఉన్నాయి. దీంతో ఇళ్ల నుంచి తెచ్చుకుని అవి, ఇవి జోడించుకుని కప్పుకుంటున్నారు. చల్లటి నీళ్లతో స్నానం చేస్తుండటంతో జలుబు, దగ్గు సమస్య ఎదుర్కొంటున్నామని ఆవేదనతో తెలిపారు.



నర్సాపూర్ బీసీ బాలుర వసతిగృహంలో ధ్వంసమైన తలుపు

● పాపన్నపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసినా అవి పలుచగా ఉండటంతో చలి నుంచి ఉపశమనం లభించడం లేదని చెబుతున్నారు. ఇంటినుంచి దుప్పట్లు తెచ్చుకున్నా చలి తీవ్రత అధికంగా ఉండటంతో ఇబ్బంది పడుతున్నామంటున్నారు. స్నానాల గదుల్లో నల్లాలు లేకపోవడంతో బయట ట్యాంకు వద్ద చన్నీటి స్నానం చేయడం చాలా ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పాపన్నపేటలో తలుపులు లేని కిటికీ

శిశుమందిర్ విద్యార్థుల ప్రతిభ




రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మెదక్, న్యూస్‌టుడే: సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో బీహెచ్‌ఈఎల్‌లో జరిగిన సంభాగ్ స్థాయి ఖేల్ కూద్ పోటీల్లో ప్రతిభ చాటిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని స్థానిక సరస్వతి శిశుమందిర్ ప్రధానాచార్యురాలు సుధారాణి తెలిపారు. బాలికల క్యారమ్స్ డబుల్స్‌లో ఐశ్వర్య, అరుణ, సింగిల్స్‌లో ప్రసన్న, బాలుర విభాగంలో క్యారమ్స్ డబుల్స్‌లో అఖిల్, రాజేశ్, షటిల్ సింగిల్‌లో భార్గవి, రన్నింగ్, హైజంప్, హర్డిల్స్‌లో అరుణ్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని వివరించారు. క్యారమ్స్ డబుల్స్‌లో అంజన, శైలజ, సింగిల్‌లో శ్రీవర్ష, రన్నింగ్‌లో రాణి సంభాగ్ స్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచారని తెలిపారు. సంభాగ్ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, మత్స్యేంద్రనాథ్, విద్యాపీఠం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సురేందర్, పండిత్‌రావ్, ఆచార్యులు అభినందించారు.

బీసీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా టోర్నీలు

సిద్దిపేట టౌన్: బీసీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా గడ్డం వెంకటస్వామి జ్ఞాపక క్రికెట్ టోర్నీలు నిర్వహించనున్నట్లు హెచ్‌సీఏ ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మల్లికార్జున్ తెలిపారు. సిద్దిపేట లఘు క్రీడా మైదానంలో మ్యాచ్‌లకు సంబంధించిన నియమ, నిబంధనలతో కూడిన ప్రచారపత్రాలు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జోన్‌లుగా 31 జిల్లాల నుంచి 32 జట్లతో పారదర్శకంగా క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఇతర జిల్లాల్లో మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయని, సిద్దిపేట లఘు క్రీడా మైదానంలో ఆదివారం నుంచి పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఇక్కడ నాలుగో జోన్‌లో ఏ, బీ గ్రూపుల్లో నాలుగు చొప్పున జట్లు తలపడతాయన్నారు. ఏ-గ్రూపులో నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట, మేడ్చల్, బీ-గ్రూపులో వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జట్లు ఉన్నాయని వివరించారు. ఆయా గ్రూపుల్లో విజేతగా నిలిచిన ఒక్కో జట్టుకు రూ.లక్ష బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జట్ల పరిధిలో 16 మంది క్రీడాకారులను ఎంపిక చేసి ఫేజ్-2లో మ్యాచ్‌లు నిర్వహిస్తామన్నారు.

2018 @ నైపుణ్య భారత్





నూతన సంవత్సరానికి విద్యార్థులు స్వాగతం పలికారు. సిద్దిపేట భారత్‌నగర్‌లో శ్రీవాణి పాఠశాల విద్యార్థులు శనివారం వివిధ ఆకృతుల్లో ప్రదర్శన చేపట్టారు. కొత్త సంవత్సరంలో దేశం నైపుణ్య భారతంగా రూపుదిద్దుకోవాలని ఆకాంక్షిస్తూ స్కిల్ ఇండియా, 2018 ఆకృతుల్లో కూర్చొని అలరించారు.

– న్యూస్‌టుడే, సిద్దిపేట టౌన్

మహిళల పట్ల వివక్ష: భాజపా



మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షులు రాంచరణ్ యాదవ్

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం మహిళల పట్ల వివక్ష పాటిస్తోందని భాజపా జిల్లా అధ్యక్షులు చోళరాం చరణ్ యాదవ్, మహిళా మోర్చా జిల్లా ఇన్‌ఛార్జి అనిత ఆరోపించారు. శనివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికి రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా ప్రాతినిధ్యం కల్పించక పోవడం శోచనీయమన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. గ్రామాల్లో గొలుసు దుకాణాలతో మద్యం ఏరులై పారుతోందని, దీంతో కుటుంబాల్లో గొడవలు తలెత్తుతున్నాయన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి, వచ్చే ఎన్నికల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సమావేశంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి శైలజ ప్రధాన కార్యదర్శి కీర్తి, కార్యదర్శులు లక్ష్మి యాదమ్మ, ఉపాధ్యక్షురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

మెదక్

టీకాలతో వ్యాధులు దూరం

హవేలి ఘనపూర్: పశుపోషకులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించి వ్యాధుల నివారణకు దోహదం చేయాలని మండల పశు వైద్యులు లక్ష్మణ్ సూచించారు. శనివారం హవేలి ఘనపూర్, కొత్తపల్లి గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించకపోతే పాల దిగుబడి తగ్గుతుందని, లేగ దూడలు చనిపోతాయని, రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందని అన్నారు. పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మెదక్ న్యూస్‌టుడే: వ్యవసాయానికి 24 గంటల కరెంటు సరఫరాకు సంబంధించిన పనుల్లో భాగంగా హవేలి ఘనపూర్ మండలవ్యాప్తంగా, మెదక్ గ్రామీణ మండలంలోని పాతూరు, మక్త భూపతిపూర్ విద్యుత్తు ఉపకేంద్రం, చిన్నశంకరంపేట మండలం శాలిపేట ఉపకేంద్రం పరిధిలో ఆదివారం ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తుశాఖ మెదక్ ఏడీ సత్యనారాయణ తెలిపారు.

జాగు చేయక బాగు చేస్తే..

మీ ప్రాంతంలోని సమస్యలను 'ఈనాడు' కు వాట్సాప్ ద్వారా తెలియజేయండి. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం. సమస్యలను తెలియజేసే స్పష్టమైన ఫోటోతో పాటు మీ పేరు, ప్రాంతం వివరాలతో ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్లు

మెదక్ అర్బన్	: 9553026695
హవేలిఘనపూర్	: 9030691506
పాపన్నపేట	: 8008764002
చిన్నశంకరంపేట	: 8008573215
రామాయంపేట	: 9440231031

న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట,
హవేలి ఘనపూర్, మెదక్ అర్బన్

ప్రహరీ లేక అవస్థలు



● **సమస్య:** ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో ఆవరణలో మొక్కల సంరక్షణకు విద్యార్థులు నానా పాట్లు పడుతున్నారు. ప్రహరీ నిర్మించి సమస్య పరిష్కరించాలి.
–లక్ష్మణ్, చెన్నాయపల్లి

సమాధానం: అసంపూర్తిగా ఉన్న పాఠశాల ప్రహరీని పూర్తి చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం.
–మోహన్‌రాజు, ఇన్‌ఛార్జి ఎంఈవో, చిన్నశంకరంపేట

పైప్‌లైన్ లేక సంపు వృథా



● **సమస్య:** ప్రజల దాహార్తి తీర్చడానికి ఐదేళ్ల క్రితం నిర్మించిన సంపు వృథాగా పడి ఉంది. నీటి సరఫరాకు అవసరమైన పైప్‌లైన్ నిర్మిస్తే సమస్య పరిష్కారమవుతుంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి:
–సత్యనారాయణ, శాలిపేట

సమాధానం: సమస్య పరిష్కారానికి పూర్తి వివరాలతో ఉన్నతాధికారుకుల ప్రతిపాదనలు పంపుతాం.
–నిఖిల, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, చిన్నశంకరంపేట

నీటి వృథాను నివారించరూ



● **సమస్య:** లింగ్సానిపల్లి తండా ప్రాథమిక పాఠశాల సమీపంలో తాగు నీటిని సరఫరా చేసే ట్యాంకునుంచి నీరు వృథాగా పోతుంది.
–శంకర్, లింగ్సానిపల్లి తండా

సమాధానం: నీటి సరఫరా సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి నీటి వృథా నివారణకు తగు చర్యలు తీసుకూంటాం.
–నవీన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, లింగ్సానిపల్లి

అపరిశుభ్రంగా నీటి తొట్టి



● **సమస్య:** బ్యాతోల్ తండాలో సింగిల్ ఫేజ్ మోటారు వద్ద ఉన్న పశువుల నీటి తొట్టి అపరిశుభ్రంగా మారింది. నీటి తొట్టిని శుభ్రం చేయించాలి.
–కిషన్, బ్యాతోల్ తండా

సమాధానం: తక్షణం నీటి తొట్టిని శుభ్రం చేయిస్తాం.
–యాదగిరి, పంచాయతీ కార్యదర్శి, బ్యాతోల్

వనరు వృథా అవుతున్నా పట్టదా..



● **సమస్య:** అవుసులపల్లి గ్రామంలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. విలువైన వనరు వృథా అవుతుంది. తగు చర్యలు తీసుకోవాలి.
–మహేష్, అవుసులపల్లి, మెదక్

సమాధానం: సమస్యను విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
– నవీన్‌కుమార్, కార్యదర్శి, అవుసులపల్లి, మెదక్

నిరూపయోగంగా నీటితొట్టి



● **సమస్య:** రాయిన్‌పల్లి-ఖాజాపూర్ మార్గంలో నీటి తొట్టి నిరుపయోగంగా పడి ఉంది. నీటిని సరఫరా చేస్తే వినియోగంలోకి వస్తుంది. స్థానికులు నీటికోసం నానాఅవస్థలు పడుతున్నారు.
–యాదగిరి, రాయిన్‌పల్లి, మెదక్

సమాధానం: పరిశీలించి తొట్టిలోకి నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుని స్థానికుల సమస్య పరిష్కరిస్తాం. – శైలజ, పంచాయతీ కార్యదర్శి, రాయిన్‌పల్లి

పీఆర్‌టీయూ కాలమానిని ఆవిష్కరణ



పాపన్నపేటలో ఎంఈఓ మోహన్‌రాజ్, పీఆర్‌టీయూ నాయకులు

పాపన్నపేట, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ నూతన కాలమానిని శనివారం మండల వనరుల కేంద్రం వద్ద మండల విద్యాధికారి మోహన్‌రాజ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు తుకారాం, భవానిప్రసాద్, విఠల్, గణేష్, కిషణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయు కాలమాని ...



రామాయంపేటలో కాలమానిని ఆవిష్కరిస్తూ..

రామాయంపేట, న్యూస్‌టుడే: నూతన పీఆర్‌సీని నియమించి జులై 2018 నుంచి అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీద్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఎస్టీవో షాబుద్దీన్, ఎంఈవో నర్సింలుతో కలిసి ఎస్టీయు కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక ఉపాధ్యాయులకు వెంటనే నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు సర్వీసు నిబంధనలు వర్తింపచేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇంద్రసేనాచారి, నవీన్ రత్నాకర్, రాష్ట్ర కౌన్సిలరు పోచయ్య, నిజాంపేట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింహారావు, శేఖర్, సంతోష్, గోపాల్ తదితరులు ఉన్నారు.

హామీలు విస్మరించిన తెరాస: కాంగ్రెస్



కరపత్రం విడుదల చేస్తున్న శశిధర్‌రెడ్డి, రమణ

చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తెరాస మోసం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి విమర్శించారు. శనివారం చిన్నశంకరంపేట మండలం మీర్జాపల్లిలో తెరాస ప్రభుత్వ మూడేళ్ల పాలనపై ఆయన కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో మూడేళ్ల నియంత పాలనపై గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీని ఏకకాలంలో అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాల జాడే లేదని ఆరోపించారు. దళితులకు మూడు ఎకరాల సాగు భూమి పంపిణీలో నిర్లక్ష్యమెందుకుని ప్రశ్నించారు. ముస్లిం మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ల అమలు లేదన్నారు. కేజీ నుంచి పీజీ విద్య నేటికీ అమలు చేయక పోవడం విచారకరమన్నారు. ఎస్సీ ఉపప్రణాళిక నిధులతో పాటు ఇతర నిధులను సైతం మిషన్ కాకతీయకు మళ్లిస్తూ అన్యాయం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి పీహెచ్.రమణ, జిల్లా సంయుక్త కార్యదర్శి మార్గం మల్లేశం, జిల్లా, మండల నాయకులు గోవర్ధన్, రాంచందర్, సుధాకర్‌రెడ్డి, సిద్దాగౌడ్, కిష్టయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల అందజేత



దుప్పట్లు అందుకున్న వృద్ధులతో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

రామాయంపేట, న్యూస్‌టుడే: రామాయంపేట లయన్స్ క్లబ్ స్నేహబంధు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన సుమారు 50 మంది పేద వృద్ధులను గుర్తించి దుప్పట్లు పంపిణీ చేసినట్టు బాధ్యులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా సమన్వయకర్త సత్యనారాయణ, డీసీ గురువయ్య, అధ్యక్షుడు దామోదర్ రావు, కార్యదర్శి సాగర్, కోశాధికారి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు కిషన్, సభ్యులు ఉన్నారు.

పాశ్చాత్య ధోరణులు తగదు: వీహెచ్‌పీ



గ్రీటింగ్ కార్డులకు నిప్పంటిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

రామాయంపేట, న్యూస్‌టుడే: యువతరం పాశ్చాత్య ధోరణులు విడనాడాలని వీహెచ్‌పీ జిల్లా సంఘటన్ కార్యదర్శి పుట్టి మల్లేశం, జిల్లా సంయోజక్ భానుచందర్ సూచించారు. శనివారం రామాయంపేట పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఇచ్చిపుచ్చుకునే గ్రీటింగ్ కార్డులకు వీహెచ్‌పీ- భజరంగదళ్ నాయకులు నిప్పంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిస చిహ్నాలను దేశం నుంచి తుడిచివేయాలన్నారు. ఉగాదే మనకు నూతన సంవత్సరమని, తేదీ మారే ఆంగ్ల సంవత్సరం నూతన సంవత్సరం కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వేడుకలకు అవకాశం ఇవ్వలేదన్నారు. మన రాష్ట్రంలో కూడా అవకాశం ఇవ్వకుండా ఉంటే బాగుండేదన్నారు. దేవాలయాల్లో ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా పూజలకు అనుమతి ఇవ్వవద్దని కోరారు. ప్రఖండ సంయోజక్ నాగరాజు, పట్టణ సంయోజక్ వెంకటేష్, పట్టణ సహ సంయోజక్ సతీష్‌రావు తదితరులు ఉన్నారు.

శతశాతం పన్నులు వసూలు

రామాయంపేట, న్యూస్‌టుడే: పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని రామాయంపేట ఈవో పీఆర్‌ఆర్డీ వెంకటలక్ష్మి సూచించారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఇప్పటికే దామరచెరువు గ్రామం పూర్తవగా ఇటీవల కాట్రియాల, దంతేపల్లి గ్రామాల్లో శతశాతం పన్నులు వసూలు అయ్యాయన్నారు. ఈ మూడు గ్రామాలు మిగిలిన గ్రామాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. రామాయంపేట, నిజాంపేట మండలాల్లోని ప్రజలు పన్నులు చెల్లించి సహకరించాలన్నారు. పన్నుల వసూలుకు సిబ్బంది బృందాలుగా గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

మెదక్

టీజేఎంయూ మెదక్ డిపో నూతన కమిటీ

మెదక్, న్యూస్‌టుడే: తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) ఆర్టీసీ మెదక్ డిపో కమిటీకి శనివారం నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షులుగా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా రాజు, ఉపాధ్యక్షులుగా కృష్ణ, సురేందర్, ముఖ్య సలహాదారుగా ఏ.వి.రావ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు, రవీందర్ మాట్లాడుతూ డిపోలో యూనియన్ పటిష్టతకు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

వేలిముద్ర పడితేనే ఎరువులు

జనవరి ఒకటి నుంచి ఈ-పోస్ ద్వారా విక్రయాలు ★ పంటల సాగుపై మెలకువలకు క్షేత్ర సందర్శన

ఎరువుల కృత్రిమ కొరత, అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జనవరి ఒకటో తేదీ నుంచి ఈ-పోస్ (ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్) యంత్రాల ద్వారా మాత్రమే విక్రయాలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఎరువులు అందుబాటులో ఉంచి రైతుల్లో భరోసా నింపడంతో పాటు ప్రభుత్వ రాయితీ సొమ్ము అనర్హులపాలు కాకుండా అడ్డుకట్ట పడుతుందని వ్యవసాయాధికారులు భావిస్తున్నారు. వేలిముద్ర వేస్తేనే రైతులకు ఎరువులు ఇచ్చేలా ఇప్పటికే వ్యాపారులకు ఈ-పోస్ యంత్రాలు అందజేశారు. నూతన సంవత్సరం తొలిరోజు నుంచే ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి నాగమాధురి పేర్కొన్నారు. మట్టి నమూనాల ఆధారంగా ఎరువులు వినియోగిస్తే అధిక దిగుబడులు సాధించడంతో పాటు వ్యయ భారాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. మండలంలో రబీలో సాగు చేస్తున్న పంటల సంరక్షణ, వ్యవసాయ ప్రణాళికపై హవేలి ఘనపూర్ మండల వ్యవసాయాధికారితో 'న్యూస్‌టుడే' ముఖాముఖి.

– న్యూస్‌టుడే, హవేలి ఘనపూర్

ముఖాముఖి



మండల వ్యసాయాధికారి నాగమాధురి

● **న్యూస్‌టుడే:** మండలంలో ఎరువులు దుకాణాలు ఎన్ని. ఉన్న వాటిల్లో ఈ-పోస్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయా?

వ్యవసాయాధికారి: మండలంలో ఏడు ఎరువుల దుకాణాలు ఉన్నాయి, అన్నింటికి ఈ పోస్ యంత్రాలు అందజేశాం. జనవరి ఒకటి నుంచి యంత్రాల ద్వారానే ఎరువుల విక్రయాలు చేయాల్సి ఉంటుంది. రైతులు వారి ఆధార్ కార్డుతో దుకాణానికి వెళ్లి ఎరువులు కొనుగోలు చేయాలి.

● **న్యూస్‌టుడే:** రబీలో ఎంత విస్తీరంలో ఏఏ పంటలు సాగుకానున్నాయి?

వ్యవసాయాధికారి: రబీలో కాలువల కింద 4 వేల ఎకరాలు, బోర్లు, బావుల కింద 4 వేలు, చెరువుల కింద 950 ఎకరాల్లో వరి సాగు కానుంది. మరో 700 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయనున్నారు. ఖరీఫ్‌లో దోమపోటుతో వరికి నష్టం జరిగినందున రైతులు మొక్కజొన్న సాగుకు మొగ్గు చూపుతున్నారు.

● **న్యూస్‌టుడే:** మినీ భూసార పరీక్ష కిట్లు ఎన్ని ఉన్నాయి? నేటివరకు ఎన్ని పరీక్షలు నిర్వహించారు?

వ్యవసాయాధికారి: మూడు మినీ భూసార పరీక్ష కిట్లను కేటాయించగా మండలంలో ఒకే వ్యవసాయ విస్తరణాధికారి ఉండటంతో ఒకే భూసార పరీక్ష కిట్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నాం. సిబ్బంది కొరత కారణంగా మిగిలిన రెండు కిట్లు అందజేయలేదు. ఇప్పటి వరకు 721 మట్టి నమూనాలు సేకరించి, మెదక్ మార్కెట్ కమిటీలోని భూసార పరీక్ష కేంద్రానికి పంపాం. ఫలితాలు రావాల్సి ఉంది.

● **న్యూస్‌టుడే:** రైతులకు పంటల సాగుపై ఏమైనా శిక్షణ ఇస్తున్నారా.?

వ్యవసాయాధికారి: రబీ సీజన్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. పంటల సందర్శన, క్షేత్రంలో మందుల పిచికారీ, తెగుళ్ల నివారణపై అవగాహన సదస్సులు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించాం.

● **న్యూస్‌టుడే:** ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటల రక్షణకు రైతులకు అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా?

వ్యవసాయాధికారి: ఖరీఫ్ సీజన్‌లో 450 రాయితీ టార్పాలిన్లు తెప్పించి విక్రయించాం. అకాలవర్షాలు, విపత్తుల నుంచి పంటలను రక్షించుకునేందుకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

● **న్యూస్‌టుడే:** వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా నేపథ్యంలో నీటి వినియోగంపై రైతులకు మీరు ఇచ్చే సలహా ఏమిటి?

వ్యవసాయాధికారి: నిరంతరం విద్యుత్తుతో రైతులు రాత్రి వేళ పొలాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఆటో స్టార్టర్లను తొలగిస్తే అటు విద్యుత్తు, ఇటు భూగర్భ జలాలను సంరక్షించుకోవచ్చు.

● **న్యూస్‌టుడే:** సేంద్రియ పంటల సాగుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు.

వ్యవసాయాధికారి: పరంపరాగత్ కృషి వికాస్ యోజనలో భాగంగా రబీలో 25 మంది రైతులకు అవగాహన కల్పించి జీవ ఎరువులు వాడేలా చర్యలు తీసుకుంటున్నాం. మండలంలో 25 ఎకరాల్లో మాత్రమే సేంద్రియ సాగు చేస్తున్నారు.

చూస్తే చాలు చిత్రం గీసేస్తాడు..

ప్రతిభ చాటుతున్న రామాయంపేట విద్యార్థి

న్యూస్‌టుడే, రామాయంపేట



నృత్య భంగిమ చిత్రం



రాష్ట్రస్థాయిలో బహుమతి అందుకుంటున్న రాజు

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ, సృజనాత్మకతను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే ఆ దిశగా రాణించడానికి అవకాశం ఉంటుంది. తరచూ పాఠశాలల స్థాయిలో పోటీలు నిర్వహిస్తే విద్యార్థుల్లో ప్రేరణ కలిగి వారిలోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుంది. అలాంటి కృషే అతన్ని చిత్రలేఖనంలో రాష్ట్రస్థాయిలో బహుమతి అందుకునేలా చేసింది. ప్రపంచ తెలుగు మహాసభల నేపథ్యంలో చిత్రలేఖనంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి అందుకున్న రాజుపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

మండల పరిధి కల్వకుంటకు చెందిన రంగ నర్సింలు, పద్మ దంపతుల కుమారుడు రాజు. స్థానికం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివాడు. ప్రస్తుతం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎంఎల్‌టీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. చిన్ననాటి నుంచే తనకు తారసపడిన, పుస్తకాల్లో ఉన్న బొమ్మలు గీస్తుండేవాడు. ఈ నేపథ్యంలో పాఠశాల ఉపాధ్యాయులు అతన్ని ప్రోత్సహించారు. దీంతో చిత్రలేఖనంలో పట్టు సాధించి, చూసిన ప్రతి బొమ్మను గీస్తూ అందరి మన్ననలు పొందాడు..



రాజు గీసిన విరాట్ కోహ్లి చిత్రం

రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి..

పాఠశాల స్థాయిలో వివిధ పండగలు, సందర్భాల్లో నిర్వహించే పలు పోటీల్లో తనదైన ముద్ర వేసేవాడు. సందర్భానుసారంగా ఇ[...] అంశాన్ని బట్టి బొమ్మలు గీసి ప్రథమస్థాన[...] సాధించేవాడు. ఐదో తరగతిలో మండల స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీ[...] పాల్గొని బహుమతి సాధించాడు. పదో త[...]తిలో రెండుసార్లు జిల్లా స్థాయిలో చిత్రలే[...] పోటీల్లో పాల్గొని శభాష్ అనిపించుకున్నాడు. ప్రపంచ తెలుగు మహాసభల నేపథ్యంలో నవంబరు 23న సిద్దిపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ద్వితీయ బహుమతి పొంది, రాష్ట్రస్థాయికి అర్హత సాధించాడు. ఈనెల 11న రాష్ట్ర స్థాయిలో ద్వితీయస్థానం సాధించి, బహుమతి పొందాడు.

చిత్రకారుడిగా ఎదగడమే లక్ష్యం: రాజు, విద్యార్థి

ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పోటీల్లో పాల్గొంటున్నా. ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నా. మంచి చిత్రకారుడిగా ఎదగడమే లక్ష్యం.

బియ్యం పంపిణీ



బియ్యం పంపిణీ చేసిన బాధ్యులు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు బియ్యం పంపిణీ చేశారు. స్థానిక జికేఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఐదుగురికి పదికిలోల చొప్పున బియ్యం అందజేశారు. కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు వనజ, కార్యదర్శి వింధ్య, బాధ్యులు శ్రీనివాస్, సంతోషి, హరి పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధికి చర్యలు



ఉప సభాపతిని కలిసిన మూడవవార్డు ప్రజలు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మూడో వార్డు అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటామని ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వార్డు కౌన్సిలర్ జెల్ల గాయత్రి సుధాకర్ ఆధ్వర్యంలో వార్డు పెద్దలు శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఉప సభాపతిని కలిశారు. ఈ సందర్భంగా వార్డులో అంబేడ్కర్ భవన నిర్మాణానికి ఇదివరకు ఇచ్చిన రూ.5 లక్షలు సరిపోలేదని, అదనంగా రూ.10 లక్షలు కేటాయించాలని కౌన్సిలర్ కోరారు. అంబేడ్కర్ భవన నిర్మాణానికి, మహిళా సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున మంజూరుకు ఉప సభాపతి హామీ ఇచ్చారని కౌన్సిలర్ గాయత్రి తెలిపారు.

విద్యాలయంలో పూల పండగ



పూలతో బతుకమ్మ

రామాయంపేట: పట్టణంలోని వివేకానంద విద్యాలయంలో శనివారం పూల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న వివిధ పూలు సేకరించి తరగతి గదుల ముందు, ఆవరణలో వివిధ ఆకృతుల్లో పేర్చారు. బతుకమ్మ, సూర్యుడు, వివేకానంద, భారత దేశం తదితరాలను పూలతో తీర్చిదిద్దారు. విద్యార్థులు అంతా కలిసి 120 రకాల పూలను సేకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్‌కుమార్ పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు హవేలి ఘనపూర్ విద్యార్థులు

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: మెదక్‌లోని ఇందిరా గాంధీ స్టేడియంలో శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎంపికల్లో హవేలి ఘనపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. దివ్య, గణేష్, అఖిల, షకీల్, సరోజ, అజయకుమార్, చింటూ తదితర విద్యార్థులు పోటీలకు ఎంపికవగా పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రామస్వామి, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

CLASSIFIEDS

WANTED DEALERS/AGENTS

మీ డబ్బుకు పూర్తి భద్రతతో పాటు ఎక్కువ లాభాలు, స్టాక్ మార్కెట్- బంగారం- వెండి వ్యాపారం. లాభ నష్టాలతో సంబంధం లేకుండా ప్రతినెల చక్కటి సంపాదన మరియు బాండ్ పేపర్ ద్వారా అగ్రిమెంట్ ఇవ్వబడును. వి: 8500945658, 7730099967

జిల్లావారిగా డోర్ టు డోర్ డెలివరి చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి అధిక రాబడి సంప్ర: S.M.S టెలిషాపింగ్ ✆ 9985124526 7019874223

ASTROLOGY

పెద్దమ్మతల్లి జ్యోతిష్యాలయం 3 సం॥లుగా ఒకేచోట ప్రజల సమస్యలను (ప్రేమ, పెళ్లి, ఉద్యోగం, ఆరోగ్యం అన్ని సమస్యలకు పరిష్కారించబడును. రామరాజు. Ph: 9010174803

REAL ESTATE

రమేష్ చిట్యాలా కన్‌స్ట్రక్షన్ రియల్ ఎస్టేట్ వ్యవసాయ పొలములు మరియు ఇండ్ల స్థలములు అమ్మబడును కొనబడును. 9705531255/ 9573999755

FLAT FOR SALE

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY స్కీం ద్వారా దాదాపు 2 1/2 లక్షల ఋణ మాఫీ ఆఫర్ కలదు. Hyd. అశోక్ 95159 79010.

JOBS

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లోపని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్ : 8096183999. " గమనిక: విజిటింగ్ వీసా లేనిచో దయచేసి కాల్‌చేయవద్దు."

AGRIBUSINESS

2 Years old Pure Murraiah 7 Male Buffaloes for Sale Contact : 9666923332/ 9666966686

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, మలబారువేప, తైవాన్‌జామ లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీసు & రీప్లేస్‌మెంట్ ✆ 81850 37777, 97055 99599.

సిరులు కురిపించే శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలను మీ పిల్లలకు ఆస్తిగా ఇవ్వండి. అన్ని రకాల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు అతి తక్కువ ధరకే లభించును. ✆ 9177773683

POULTRY

10వేల – 1లక్ష సామర్థ్యం గల పౌల్ట్రీఫామ్ లీజుకు కావలెను. హైదరాబాద్ చుట్టుప్రక్కల దానికి ప్రాధాన్యత ✆ 9885168859/ 9885649609

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 345/- చిల్లర ధర రూ॥ 4.05 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 44/- per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

BUSINESS SERVICES

WANTED DEALERS / AGENTS

Wanted Distributors No Boss No Target ఇంటర్నేషనల్ కంపనీయందు పని చేయుటకు ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. S. గంగాధర్, ✆ : 9908423090, 8978519842.

BUSINESS OFFER

We Require Investors to Extend the Newly Created Multi Vendor (Shop owner) Sites of impfocus.com ✆ 7331153350.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

BUILDING & CONSTRUCTION

Avail 30 Yrs. Expert's Advice In Construction, Elevations, Interiors & Vastu. Ask Doubts Free. ✆ 9000933140

BOREWELLS

భూగర్భ జలాన్వేషణలకై 40 సం॥ల అనుభవం గల Ph.D జియాలజిస్టును సంప్రదించండి. Ph: 9866137044 లేక 9347177958

EDUCATION

SPOKEN ENGLISH

English Teachers Training to become a trained and certified Faculty 100% Job Guarantee 15k Salary @ Vega's Hyd ✆ 9248481331

DISTANCE EDUCATION

Guidence for 10th, 12th, Degree, PG, MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, PHD St. Aloysius March Exams ✆ 9160081597/ 7093266087

PEOPLE CARE

OLD AGE HOME

మీ ఇంటివద్ద వృద్ధులను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు ఆడవాళ్ళని మగవాళ్ళని 24 గం॥లు సర్వీస్సు ఇవ్వగలము. హైదరాబాద్. ✆ 97043 71576, 72860 26405.

REAL ESTATE

ప్లాట్లు ఇండ్లు అమ్మబడును, కొనబడును. పవనపుత్ర రియల్ ఎస్టేట్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా సంగారెడ్డి ✆ 9440063363, 9704152707

HOUSE FOR SALE

కే॥ 18 లక్షలకే Indpహౌజ్ HMDAఅప్రూవ్డ్ లే-అవుట్ 1లక్ష Payచేసి 85% బ్యాంక్‌లోన్, వరంగల్‌హైవే అవుషాపూర్, ఘట్కేసర్. స్పాట్ బుకింగ్‌పై రి॥ఫ్రీ. ✆ 7997979707.

ఎయిర్‌పోర్టు దగ్గర ఔటర్ రింగురోడ్డుకి 3 కి.మీ. 4000 చ॥గ॥ ఇల్లు సర్వెంటు క్వార్టరు ధర 99 లక్షలు. ✆ 9989811138, 9885901138.

ఎయిర్‌పోర్టు దగ్గర రింగురోడ్డుకు 3 కి.మీ. దూరం ఇల్లు 6 వేలు చ॥అ॥ అమ్మకమునకు కలదు. ధర 80 లక్షలు. 8185045778, 7013630578.

LAND FOR SALE

1Acr land @ Vizag near by Atchutapuram Coastal Corridor Kondakarla Aava (Tourism spot) & Baba Atomic Research Centre (BARC). ✆ 9666530999.

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

ఎయిర్‌పోర్టు దగ్గరలో 8 Ac. భూమి అమ్మకమునకు కలదు. ప్లాటింగుకు బాగుంటుంది. మహేశ్వరముకు దగ్గరలో. 7013630579, 8185045778.

PLOT FOR SALE

Owner Plots: 665(Yds) Agriculture Land @ 35L in Muthangi, 200(Yds) Plot @ 9(L) Nr. Kandi, 200Y @ 5 L, in Vangapally, yadigirigutta ✆ 9966246778

Nr. Isnapur Gated Community, 133 & 177 Sq.Yds, Plots East & West Facings. ✆ 7680882278/ 9866199511

సితార హోమ్స్ వారి ముంబాయి హైవే ఫేసింగ్‌లో near జహీరాబాద్ NIMZ, ఎయిర్‌పోర్ట్, IIT, Dry Port, గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్లాట్స్ కలవు. ✆ 8897863297/ 9652443666.

ఉప్పరపల్లి హుడా ప్లాట్ 272 చ.గ ఉత్తరం ఫేసింగ్, కాంపౌండ్ వాల్. ఈశాన్యం స్లోప్ పర్ఫెక్ట్ వాస్తు కాంక్రీట్ రోడ్ వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. చుట్టుపక్కల అన్ని బిల్డింగ్స్‌తో పూర్తిగా డెవలప్ అయిన ప్లాన్డ్ హుడా లేఔట్. 08975768877/ 08605000905

Siyora వారి LP/HMDA/2016 ప్లాట్స్ 90%లోన్ సౌకర్యం. వరంగల్‌హైవే బీబీనగర్, 100ft రోడ్స్ RRR ప్రక్కన రైల్వే మెడికల్ హబ్ దగ్గర. ✆ 9985929119.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

బెంగళూరు హైవే షాద్‌నగర్‌లో Jhonson & Jhonson, SEZ మరియు రామలింగేశ్వర స్వామి Temple కి అతి దగ్గరలో DTCP Approved Layout గేటెడ్ కమ్యూనిటిలో అన్ని Dev తో 147, 193 గ॥ల ప్లాట్లు EMI Facility కలదు. సంప్ర: 7036313131.

ఎయిర్‌పోర్టు దగ్గర ఔటర్ రింగురోడ్డుకు 3 కి.మీ. ప్లాట్లు 600 గ॥లు గేటెడ్ కమ్యూనిటీ 40 Ft రోడ్డు. 9885901138, 9989811138.

ఎయిర్‌పోర్టు దగ్గర 320, 200 చ॥గ॥లు ప్లాటు రింగురోడ్డుకు 3 కి.మీ. ధర Rs. 3000/- Sq.Yd. ఇల్లు కట్టుకోవచ్చు. 7013630579, 8185045778.

WANTED

ఎకరానికి 4-5 లక్షల చొప్పున 3-5 ఎకరాల వ్యవసాయ భూమి కొనుగోలు కావలెను. సంప్రదించండి. M: 8790696329.

JOBS

Manual Lathe Operators With 2 Years Experience Must Know Vernier Readings, Micrometer Readings, Threading, CUBIC TRANSMISSIONS PVT.LTD. Pashamylaram Indl. Park, -Hyderabad, Contact No's. 9908143639, 7729915299.

Wanted Managers for Security Agency Sec-Bad Area. Age below 45yr. Exp: 10yrs Salary 25000/- + Other Allowances. ✆ 9618739150 / 040-27740025

లింగంపల్లిలోని ఇంటర్నేషనల్ స్కూల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, హెవీలైసెన్స్ డ్రైవర్లు, హౌస్‌కీపింగ్ లేడిస్, మరియు క్లీనర్లు కావలెను. ✆ 9010260145/ 9640200010/ 9666777108.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

ప్రముఖ సర్వేసంస్థలో 2 సంవత్సరాల వరకు సామాజిక, రాజకీయ అవగాహన ఉన్న వ్యక్తులు, సంస్థలు కావలెను. Qly: డిగ్రీ & ఎబో సం॥ప్ర॥ 7337409798/ 9640498417

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ, జీతం + అలవెన్సులు ఇవ్వబడును. స్త్రీ/పు, రిటైర్డ్ ఎంప్లాయిస్ సంప్ర: 99855 42399.

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

సదాశివపేటలోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు అనుభవం గల Fld, ఎలక్ట్రిషియన్స్, ఫైటర్లు కావలెను. ✆ 9666578684

ఒక ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపని మెడ్చెల్ భువనగిరిలలో HMDA లేఅవుట్ మార్కెటింగ్ చేయుటకు యువతి/ యువకులు, ఇన్సూరెన్సు ఏజెంట్స్ కా॥ ✆ 9010767052

వికలాంగులకు ట్రైనింగ్ మరియు ఉద్యోగ అవకాశాలు, Qly: Min SSC, Age: 18-35y @ అమీర్‌పేట్ హైద్రాబాద్ ✆ 7331103924

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

Wanted Nurse With Experience In Labour Room And O.T For Hospital At Zaheerabad, Sangareddy District. Accomodation & Good Salary Provided. Contact: 7382047272

TOURS & TRAVELS

శిరిడి, కొల్హాపూర్, మహాలక్ష్మీ, పండరీపూర్, త్రయంబకం, ఘ్రుష్ణేశ్వర్, పరళి వైద్యనాథ్, జౌండా నాగనాథ్, భీమశంకర్ + 20 క్షేత్రములు జనవరి 30న, లక్ష్మీ టూర్స్: 98662 46466.

శివరాత్రికి రామేశ్వర జ్యోతిర్లింగ దర్శనం, త్రివేంద్రం, మధురై, కన్యాకుమారి, తంజావూరు, శ్రీరంగం + 30 క్షేత్రాలల దక్షిణ యాత్ర ఫిబ్రవరి 8న లక్ష్మీ టూర్స్: 98662 46466.

18/1 & 13/2 కాశి 1/2 గంగా సాగర్ & కామఖ్య 16/2 & 23/3 రామేశ్వరం 19/2 పంచ ద్వా॥ 20/2 & 6/3 దివ్య దే॥ 5/2 & 13/3 కేరళ + శబరి, 26/4 చార్‌దాం, సాయి చరణ్ ✆ 93983 36779.

18-1 గంగాసాగర్ 22 యా॥ 15 రో॥ 21,500/- 22-2 85 వైష్ణవ దివ్య దేశాలు, 18 రో॥ 26-3 అష్ట జ్యోతిర్లింగాలు పంచద్వారకాలు 18 రో॥ 16/6 చార్‌ధామ్ 15 రో॥ 18 యా॥. భాస్కర్రావు 9848486847

గోవా, కర్ణాటక టూర్ గోకర్ణ శృంగేరి, ధర్మస్థలి, కుక్కి, ముకాంబికా, బేలూరు, ఉడిపి, హంపి, మైసూరు, బెంగుళూరు, త్రిశక్తి పీఠాలతో 20 క్షే॥ జనవరి 19న. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఐకమత్యంతోనే గంగపుత్రుల సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న బిజ్జ లక్ష్మణ్

గజ్వేల్ గ్రామీణ, న్యూస్‌టుడే: గంగపుత్రులంతా ఐకమత్యంగా ఉన్నప్పుడే హక్కులు కాపాడుకుని, సమస్యలు పరిష్కరించుకోగలుగుతామని గంగపుత్ర సమస్యల సాధన కమిటీ రాష్ట్ర ఛైర్మన్ బిజ్జ లక్ష్మణ్ అన్నారు. శనివారం గంగపుత్ర రాష్ట్ర స్థాయి సమావేశాన్ని గజ్వేల్‌లో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జీవో నం.6 వల్ల తమకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, ఈ విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారన్నారు. తమను బిసి-ఎ నుంచి ఎస్టీలో కలపాలని ప్రభుత్వాన్ని కోరారు. గంగపుత్ర మహిళా బృందాలకు రూ.2 లక్షల వరకు రుణసదుపాయం కల్పించాలన్నారు. ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియాను పది రోజుల్లోగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గంగపుత్రుల్లో 50 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఫించను మంజూరీ చేయాలన్నారు. హుస్సేన్‌సాగర్ సమీపంలో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ స్థలంలో తమ సంఘం భవనం ఏర్పాటుచేయాలని కోరారు.

అర్ధాంతరంగా ముగింపు

గంగపుత్రుల సమస్యల సాధన కోసం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడుతున్నారని, ఈ సమావేశం అందుకే ఏర్పాటుచేసినట్లు ఉందంటూ వివిధ జిల్లాల నుంచి కొంత మంది గంగపుత్ర ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. వారిని బుజ్జగించి సమయంలో మరో మారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభావేదిక వద్దకు దూసుకొచ్చారు. సంఘం రాష్ట్ర బాధ్యులను మాట్లాడనివ్వకుండా ఆందోళన చేశారు. దీంతో కొంతసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా సమావేశం అర్ధాంతరంగానే ముగిసింది. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, సమన్వయకర్త వెంకటేశం, గజ్వేల్ అధ్యక్షుడు ప్రకాశ్‌తో పాటు ఆయా జిల్లాల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



సభలో నిరసన వ్యక్తం చేస్తున్న సభ్యులు

శాంతిభద్రతలు బూచిగా చూపడం శోచనీయం



సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్‌గ్రామీణ: సైన్స్ కాంగ్రెస్ సదస్సును మన రాష్ట్రంలో నిర్వహించక పోవడం విచారకరమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలెంక నర్సింలు, గజ్వేల్ నియోజకవర్గ ఛైర్మన్ రామరాజుశర్మ అన్నారు. గజ్వేల్‌లో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచ తెలుగు మహాసభలు, ఇవాంకా ట్రంప్ హాజరైన సమావేశాలకు కలగని శాంతిభ్రదతల విఘాతం ఈ సదస్సుకు ఎలా కలుగుతుందని వారు ప్రశ్నించారు. సైన్స్ కాంగ్రెస్ సదస్సు కేంద్ర ప్రభుత్వ అధీనంలోకి రావడం వల్లే తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించడం లేదనేది స్పష్టమవుతోందన్నారు. తెరాస ప్రభుత్వం పూర్తిగా రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేస్తోందన్నారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే ఈ సదస్సును ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం జారవిడుచుకోవడం సరికాదన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గుంటుకు మల్లేశం, శ్రీను, లక్ష్మారెడ్డి, గడ్డం చంద్రం, పవన్, ప్రశాంత్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు జిల్లా కార్యవర్గ సమావేశం


రామాయంపేట, న్యూస్‌టుడే: బ్రాహ్మణ సేవా సమాఖ్య మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశం రామాయంపేట పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో ఆదివారం నిర్వహించనున్నట్లు జిల్లా కోశాధికారి శర్మ తెలిపారు. తూప్రాన్, నర్సాపూర్, మెదక్ డివిజన్లలోని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్న వైనం



రోదిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు



రాజయ్య(పాతచిత్రం)

అక్కన్నపేట (హుస్నాబాద్ గ్రామీణం): అప్పుల బాధ భరించలేక కౌలు రైతు చిట్టంపల్లి రాజయ్య(46) ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో జరిగింది. ఎస్ఐ పాపయ్య నాయక్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మండలంలోని మ జనగామ గ్రామానికి చెందిన చిట్టంపల్లి రాజయ్యకు భార్య లక్ష్మి, ఇద్దరు కూతుళ్లు తిరుమల, స్రవంతి ఉన్నారు. బతుకుదెరువు నిమిత్తం పదేళ్ల క్రితం అత్తగారి గ్రామమైన గోవర్ధనగిరికి భార్యాపిల్లలతో వచ్చాడు. గ్రామంలో బంధువులకు చెందిన వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. దాంతోపాటు భార్యతో కలిసి హుస్నాబాద్‌లో భవన నిర్మాణ కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కూలీ పని ద్వారా వచ్చే ఆదాయం కుటుంబ అవసరాలకే సరిపోగా వ్యవసాయం కలిసిరాలేదు. దీంతో పెట్టుబడులకు చేసిన అప్పులతో పాటు గత ఏడాది చిన్న కూతురు వివాహం నిమిత్తం చేసిన అప్పులు కలిపి మొత్తం రూ.5 లక్షల వరకు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో కొన్ని రోజులుగా అప్పులు ఎలా తీర్చాలనే మనోవేదనకు గురవుతున్నాడు. శుక్రవారం రాత్రి భార్యతో కలిసి భోజనం చేసి పడుకున్నారు. రాత్రి 12 గంటలకు రాజయ్య లేచి బయటకు వచ్చి ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. మంటలకు తట్టుకోలేక కేకలు వేస్తూ భార్యను పిలిచాడు. నిద్రలేచి బయటకు వచ్చి చూసేసరికి మంటల్లో కాలిపోతున్నాడు. కాలిపోతున్న భర్తను చూసిన ఆమెకు ఏం చేయాలో తోచక పక్కింటి వారి సాయం కోరింది. వారు వచ్చి చూసేలోపు రాజయ్య మృతి చెందాడు. మృతదేహం మొత్తం కాలిపోయి ఉండటంతో దుప్పటి కప్పి ఉంచారు. తెల్లవారిన తర్వాత పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ పాపయ్య నాయక్ పరిశీలించి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వీఆర్వో రాజేశ్వరి మృతుని ఇంటికి వెళ్లి విచారణ జరిపారు. రాజయ్య మృతితో అతని కుటుంబం వీధిన పడిందని, అతని కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని తెరాస నాయకుడు పాక సురేష్‌తో పాటు గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరారు.

పేటలో గడియార స్తంభం



సిద్దిపేటలో గడియార స్తంభం ప్రారంభానికి సిద్ధమైంది. కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఈ స్తంభం ఆకర్షణీయంగా ఉంది. పబ్లిక్‌హెల్త్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో దాదాపు రూ. 10 లక్షలు వెచ్చించి దీన్ని నిర్మించారు. 9.5 మీటర్ల పొడవైన స్తంభం నిర్మించి దానికి నాలుగు వైపులా గడియారాలు బిగించారు. సిద్దిపేటలో ఇన్నాళ్లు గడియార స్తంభం లేదనే లోటు ఉండేది. ఆ లోటు నేటితో తీరనుంది. రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదివారం ప్రారంభించనున్నారు.

– న్యూస్‌టుడే, సిద్దిపేట

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

నంగునూరు రూరల్: కొండపాక మండలం వెలికట్ట గ్రామానికి చెందిన దళితుడు సంపత్‌ను కులం పేరుతో దూషించి అతనిపై దాడి చేసిన డీసీసీబీ ఛైర్మన్ చిట్టి దేవేందర్ అనుచరులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం నంగునూరులో అంబేడ్కర్ చౌరస్తాలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో చిట్టి దేవేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులను ప్రభుత్వం, పోలీసులు ప్రోత్సహించడం తగదన్నారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పకడ్బందీగా అమలు చేసి దళితుల పక్షాన నిలవాలన్నారు. కార్యక్రమంలో దేవులపల్లి యాదగిరి, బాలరాజు, శ్రీనివాస్, బాల్నర్సయ్య, వెంకటయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నిఘా లోపం...అక్రమాలకు ఊతం!

(మొదటిపేజీ తరువాయి) అధికారులు పట్టుకున్నారు. ఏజెన్సీలో ఆ కంపెనీకి చెందిన సిలిండర్లే కాకుండా హెచ్.పి, ఇండేన్ కంపెనీలకు చెందినవి ఉండటం గమనార్హం. పక్కదారి పడుతున్నాయనడానికి ఇదో పక్కా ఉదాహరణ. వివిధ కంపెనీల సిలిండర్లను అక్రమ మార్గాల్లో సమకూర్చుకుని రీసైక్లింగ్ చేస్తున్నట్టు తెలిసింది. ఏడాదిన్నర క్రితం పాపన్నపేటలోని ఓ కోళ్ల ఫారంలో రాయితీ సిలిండర్‌లను రీసైక్లింగ్ చేస్తుండగా అధికారులు దాడి చేసి పెద్దసంఖ్యలో పట్టుకున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం

– రేవతి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి

జిల్లాలో రాయితీ గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టకుండా నిఘా పెంచుతాం. వ్యాపారులు రాయితీవి వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ విషయంగా గ్యాస్ ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేస్తాం. చేగుంటలో పెద్దసంఖ్యలో సిలిండర్‌లు పట్టుబడగా కేసు నమోదు చేశాం.

'గొర్రె'..గోస.. 'అక్రమ' ధ్యాస..!

(మొదటిపేజీ తరువాయి) మరణాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుంది.

దృష్టి పెడితేనే..!

అక్రమంగా విక్రయాలు, రవాణా విషయమై అధికారులు మరింతగా దృష్టి సారించాల్సిన అవసరముంది. అమ్మినా.. కొనుగోలు చేసినా చట్టరీత్యా చర్యలు తప్పవనే ప్రచారం పెరిగితే గొర్రెల మనుగడకు ఊతం అందించినట్లువుతుంది. పైగా క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ మరింత పెరగాల్సిన అవసరముంది. ఇటీవల ఉమ్మడి మెదక్ జిల్లాలో 11 సంచార వాహనాల ద్వారా వైద్యసేవలు అందిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్‌లో వాహనాల ద్వారా సిబ్బంది రోజుకు 8 నుంచి 10 కేసులను పరిశీలిస్తున్నారు. మెదక్ జిల్లాలోనూ ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఉచిత నంబరు 1962కు ఫోన్ చేస్తే గొర్రెలను పరిశీలించేందుకు సంచార వాహనం అందుబాటులోకి వస్తుంది. దీంతోపాటు వాటికి అందించాల్సిన మేత విషయంలో పక్కా ప్రణాళికను సంబంధిత అధికారులు ఆచరణలో చూపిస్తే మేలు జరుగనుంది. ఇక జీవాలకు పోషకాలతో కూడిన మేత అందించేందుకు స్టైలో హమాటో గడ్డి విత్తనాలను సర్కారు పంపిణీ చేస్తోంది. వాటిని ఖాళీ ప్రదేశాల్లో వేసి గడ్డి ఏపుగా పెరిగాక గొర్రెలకు అందజేయాల్సి ఉంటుంది. ఇందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదంటూ చాలా చోట్ల అధికారులు ఆయా కార్యాలయాల్లో విత్తనాలు వృథాగా పడేశారు. వాటిని విత్తి గడ్డి పెంచేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తే మేలు జరుగనుంది.

చోరీ కేసుల్లో నిందితుడి అరెస్టు



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ నర్సింహారెడ్డి

కుకునూరుపల్లి (కొండపాక): కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొడకండ్లలో ఈనెల 25న అర్ధరాత్రి రెండు ఇళ్లలో చోరీకి పాల్పడిన నిందితుడిని కుకునూరుపల్లి పోలీసులు సొత్తుతో సహా పట్టుకున్నారు. సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డి, గజ్వేల్ ఇన్‌ఛార్జి ఏసీపీ బాలాజీనాయక్ శనివారం కుకునూరుపల్లి స్టేషన్‌లో ఈ వివరాలు వెల్లడించారు. ఏసీపీ మాట్లాడుతూ.. కొడకండ్ల శివారులోని జగదేవ్‌పూర్ రోడ్డు వద్ద ఎస్సై సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ద్విచక్రవాహనంపై ఓ వ్యక్తి పారిపోతూ పట్టుబడ్డాడు. జగదేవ్‌పూర్ మండలం రాయిపూర్ గ్రామానికి చెందిన దబ్బెట బాలలింగంగా అతన్ని గుర్తించారు. విచారించగా కొడకండ్లలో చోరీకి పాల్పడినట్టు ఒప్పుకున్నాడు. ఇక్కడ చోరీ చేసిన పదకొండున్నర తులాల బంగారు నగలు, 29 తులాల వెండి ఆభరణాలతో పాటు హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో ఒక ఇంటిలో దొంగిలించిన నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు, మేథినీపూర్ శివారులో ఓ హోటల్ వద్ద చోరీ చేసిన ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు. సమావేశంలో తొగుట సీఐ వెంకటేశం, ఎస్సై సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

ఎగిసింది... ఐఐటీ కీర్తిపతాక

(మొదటిపేజీ తరువాయి) పాఠశాలల్లోని చిన్నారుల్లో నైపుణ్యాలు పెంచుతున్నారు. ఇలా భిన్న అంశాల్లో ఐఐటీ హైదరాబాద్ పురోగమిస్తోంది.

ప్రత్యేక గుర్తింపు

ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు ఆచార్యులను ఈ ఏడాది పలు పురస్కారాలు వరించాయి. నానో సాంకేతికత ఉపయోగిస్తూ క్యాన్సర్‌కు సమగ్ర చికిత్స అందించేలా చేసిన పరిశోధనలకు గాను సహాయ ఆచార్యులు డాక్టర్ అరవింద్ కుమార్ రెంగన్‌కు భారత జాతీయ సైన్స్ అకాడమీ బంగారు పతకాన్ని అందించింది. రసాయన ఇంజినీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యులు డాక్టర్ చంద్రశేఖర్ శర్మకు ఈ ఏడాదే మంచి గుర్తింపు లభించింది. నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా ఆయనకు 'యువ శాస్త్రవేత్త' అవార్డును బహుకరించింది. కాలిన గాయాల వల్ల స్పర్శజ్ఞానం కోల్పోయిన వారికి సహాయకారిగా ఉండేలా డాక్టర్ సుష్మి బదులికా సరికొత్త ఆవిష్కరణకు రూపమిచ్చారు. ఇందుకు గాను భారత జాతీయ ఇంజినీర్ అకాడమీ ఆమెను 'యువ ఇంజినీర్' అవార్డును ప్రకటించింది. ఇలా ఒక్క ఏడాదే ముగ్గురు ఆచార్యులకు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు రావడం విశేషం.

సత్తా చాటారు

పరిశోధక విద్యార్థులూ తమ సత్తా చాటారు. పలు విభాగాల్లో వారు అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. బయోమెడికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన తేజస్వినికి 'గాంధీయన్ యంగ్ టెక్నలాజికల్ ఇన్నోవేషన్ అవార్డు-2017' లభించింది. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను సులభంగా గుర్తించే కిట్‌ను ఆమె రూపొందిస్తున్నారు. మెటీరియల్స్ అండ్ మెటలర్జికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఆడెపు శివకళ్యాణి పండ్లు, కూరగాయలను తాజాగా ఉంచే పొరకు రూపమిచ్చారు. ఇదే అంశాన్ని వివరించేందుకు ఆమెకు మెటీరియల్ రీసెర్చ్ సొసైటీ ఆధ్వర్యంలో బోస్టన్ నగరంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం అందింది. నవంబరులో ఆమె అక్కడకు వెళ్లి తన పరిశోధనా ఫలితాలను 6వేల మంది ప్రముఖుల ఎదుట వివరించారు. పర్యావరణహిత న్యాప్‌కిన్లు, థర్మాకోల్ నుంచి ఫ్యాబ్రిక్ తయారు చేసే ఆవిష్కరణలకు గాను కార్బన్ బృందానికి ఈ ఏడాది హైదరాబాద్, జర్మనీ, చైనాలో జరిగిన ఇన్నోవేషన్ ఫెయిర్‌లతో పతకాలు లభించాయి. నవంబరులో దిల్లీ వేదికగా సాగిన సైబర్ ఛాలెంజ్ పోటీల్లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు సత్యవీరారెడ్డి, భరత్, దుర్గాప్రసాద్ దాదాపు 400 బృందాలతో పోటీపడి మూడోస్థానాన్ని దక్కించుకున్నారు.

కొత్త కోర్సులూ వచ్చాయి

ఈ ఏడాది బీటెక్‌లో ఇంజినీరింగ్ మాథమెటిక్స్, డిజైన్ కోర్సులనూ ప్రవేశపెట్టారు. సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో స్పెషలైజేషన్లుగా ఎంటెక్ కోర్సులూ అందుబాటులోకి వచ్చాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ విశ్వవిద్యాలయాలు, సంస్థలతో ఈ ఏడాది 13 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని అయిదు గ్రామాల్లో వంద శాతం పారిశుద్ధ్యం సాధించేందుకు ఉన్నత భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐఐటీ సాంకేతిక సహకారాన్ని అందించింది. ఈ గ్రామాల్లో చేసిన పనులకుగాను కేంద్ర ప్రభుత్వం మెదక్ జిల్లా పాలనాధికారి భారతి హొళికెరికి స్వచ్ఛత పురస్కారాన్ని అందించింది. ప్రాంగణ నియామకాల్లోనూ ఐఐటీ దూకుడు కొనసాగిస్తోంది. గతేడాది ఇక్కడ 18 ప్రీ ప్లేస్‌మెంట్ అవకాశాలు రాగా ఈ ఏడాది ఆ సంఖ్య 47కు చేరింది. మొదటి దశ నియామకాల ప్రక్రియ డిసెంబరు 3-22 వరకు పూర్తయింది. కొత్త ఏడాదిలో రెండో దశ చేపట్టనున్నారు. ఇలా పరిశోధన, సామాజిక అంశాలతో పాటు అంకుర సంస్థలకు ఊతమిస్తూ ఐఐటీ హైదరాబాద్ తన ఖ్యాతిని చాటుతూ పయనం సాగిస్తోంది.




గజ్వేల్‌లో రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎన్నారైలు.. కోమటిబండను సందర్శించిన ఐపీఎస్‌లు

ప్రగతికి పునాదిరాళ్లు

సీఎం ఇలాకాలో పనులపై అందరిలో ఆసక్తి

న్యూస్‌టుడే, గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తోన్న గజ్వేల్ మూడేళ్ల కాలంలో అన్నిరంగాల్లో చెప్పుకోదగిన అభివృద్ధి సాధించింది. 2014 వరకు సాధారణ నియోజకవర్గంగా ఉన్న గజ్వేల్ రూపురేఖలు ప్రస్తుతం చాలావరకు మారిపోయాయి. ఇక్కడ చేపట్టిన అభివృద్ధి పనులు తెలంగాణ రాష్ట్రంలో పునాదిరాళ్లుగా నిలిచిపోయాయి. విద్య, వైద్యం, రోడ్లు, భవనాలు, తాగునీరు, విద్యుత్తు, వైకుంఠధామాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ.148 కోట్లతో సమీకృత విద్యాలయం, రూ.1054 కోట్లతో మిషన్‌భగీరథ పథకం చేపట్టారు. ఇంటింటికి కుళాయిలతో 70 వేల కుటుంబాలకు నిత్యం శుద్ధి చేసిన తాగునీరు అందుతోంది. రూ.750 కోట్లతో 360 కిలోమీటర్ల గ్రామీణ రోడ్లను బాగుచేశారు. రూ.450 కోట్ల వ్యయంతో ఉపకేంద్రాలు, నియంత్రికలు సమకూర్చారు. రూ.90 కోట్లతో గజ్వేల్‌లో రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణాలు, సీఎం దత్తత గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు ప్రతి గ్రామంలో ప్రత్యేకంగా వైకుంఠధామాలు, డంపుయార్డులు నిర్మిస్తున్నారు. ఇలా ఏ అభివృద్ధి పథకం చేపట్టినా.. దాన్ని ముందుగా గజ్వేల్‌లో చేపట్టిన తరువాతే రాష్ట్రవ్యాప్తంగా అమలుచేయటం పరిపాటిగా మారింది. ఆయా పథకాల అమలుతో వచ్చిన మార్పును పరిశీలించేందుకు ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారుల బృందాలు తరచూ వస్తున్నాయి. వారి రాష్ట్రాల్లో కూడా ఈ తరహాలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని చెబుతున్నారు. ఇటీవల రాజధానిలో నిర్వహించిన తెలుగు మహాసభలకు అమెరికా, ఐరోపా దేశాల నుంచి హాజరైన దాదాపు 50 మంది ఎన్నారైలు ఇక్కడి అభివృద్ధిని చూసి మంత్రముగ్ధులయ్యారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తన నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని ఖండాంతరంగా ప్రచారం చేసి ఇక్కడ పెట్టుబడి పెట్టేందుకు వివిధ కంపెనీలను కోరుతామని వారు హామీలిచ్చివెళ్లారు. బిహార్ ఉపముఖ్యమంత్రి సుశీల్‌కుమార్ మోదీ మిషన్‌భగీరథ పథకాన్ని ఎంతగానో మెచ్చుకున్నారు.



మిషన్‌భగీరథ పైలాన్ వద్ద ఐపీఎస్‌లు

ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు

రాష్ట్రప్రభుత్వ విభాగాలతో పాటు, వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న రాష్ట్ర ఐపీఎస్, ఐఏఎస్‌లు కూడా ఇక్కడికి బృందాలుగా వచ్చి ప్రత్యేకంగా తిలకించిపోయారు. డీజీపీ మహేందర్‌రెడ్డి, ఐఏఎస్ బుర్రా వెంకటేశ్ నేతృత్వంలో రాష్ట్ర ఐఏఎస్‌లు.. ముఖ్యమంత్రి ఇలాకాలో అమలవుతున్న పథకాలు, చేస్తున్న పనులు ప్రజలకు ఎలా చేరుతున్నామనే దానిపై క్షేత్రపర్యటన చేసి సంతృప్తి వ్యక్తంచేశారు. ఒకప్పుడు ఎలాంటి అభివృద్ధిని నోచుకోక తాగునీటి తంటాలకు నెలవైన గజ్వేల్.. ఇప్పుడు మౌలిక సమస్యలన్నింటినీ తీర్చుకుంటూ రాష్ట్రానికే దిక్సూచిలా తయారవటం పట్ల స్థానికులతో పాటు ఇతర రాష్ట్రాల నేతలు, అధికారుల నుంచి సంతృప్తి వ్యక్తమవుతోంది.

సాహసమే శ్వాసగా..

శీతాకాలంలో కిలిమంజారో అధిరోహణ

స్ఫూర్తిగా నిలిచిన జ్యోతి

న్యూస్‌టుడే, దుబ్బాక

రక్తం గడ్డ కట్టుకుపోయే చలి.. అడుగు తీసి ముందుకు వేయలేని మంచు.. హోరెత్తే ఈదురుగాలులు.. ఇలా ఎన్ని అడ్డంకులు ఎదురొచ్చినా ఆమె అనుకున్న లక్ష్యాన్ని సాధించింది. శ్వాస తీసుకోవడానికి కూడా కష్టంగా ఉన్నా.. ఆరోగ్య స్థితి క్షీణించుకుపోతున్నా.. ఓ వ్యాయామ ఉపాధ్యాయురాలు అసాధారణ పరిస్థితుల్లో మూడు రోజుల్లో కిలిమంజారో పర్వతారోహణ పూర్తిచేసింది. మహిళల్లో స్ఫూర్తి నింపేందుకే ఈ సాహసం చేపట్టానంటోంది ధర్మాజీపేట జడ్పీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతి.

అడ్డంకులు ఎదుర్కొని..

దుబ్బాక నగర పంచాయతీలోని ధర్మాజీపేట జడ్పీ పాఠశాలలో గత ఐదేళ్లుగా జ్యోతి వ్యాయామ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. మహిళలు అనుకుంటే దేన్నైనా సాధించగలరని, కఠిన పరిస్థితుల్లోనూ లక్ష్యాన్ని చేరుకుంటారని చాటేందుకు చలికాలంలో ఆఫ్రికాలోని కిలిమంజారో పర్వతారోహణకు బయలుదేరింది. ఈనెల 22న పర్వతారోహణ ప్రారంభించింది. మొదటి రెండు రోజులు మందార, హురంబో, కిబో పర్వత స్థానాలను చేరుకుంది. 25న అత్యంత క్లిష్టమైన గిల్మన్స్, స్టెల్లా, హురు పర్వత శిఖర స్థానాలను అధిరోహించి యాత్రను పూర్తిచేసింది. 5895 మీటర్ల ఎత్తులో ఉన్న పర్వతాన్ని, ఎముకలు కొరికే చలిలో అధిరోహించడం మాటలు కాదు. ఈ క్రమంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొంది. ఎన్నోసార్లు కింద పడిపోయినా వెనుదిరగలేదు. అలసిపోయి దాహం వేస్తే నీరు లేక మంచుగడ్డలు కరిగించి తాగాల్సి వచ్చింది. చివరిరోజు హురు పర్వతశిఖరానికి చేరే సమయంలో శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది ఎదురైంది. అయినా గమ్యాన్ని చేరడమే లక్ష్యంగా ముందుకుసాగింది. జ్యోతితో పాటు కర్నూల్ జిల్లాకు చెందిన సురేష్‌బాబు కూడా కిలిమంజారో యాత్రలో ఉన్నాడు. వీరిద్దరూ విజయవంతంగా పర్వతారోహణ పూర్తిచేశారు. క్లిష్టమైన లక్ష్యాన్ని పూర్తిచేసి తిరిగొచ్చిన జ్యోతిని ధర్మాజీపేట జడ్పీ పాఠశాలలో శనివారం ఘనంగా సన్మానించారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, తపస్ మండల అధ్యక్షుడు కుమారస్వామి, ఉపాధ్యాయులు, స్థానికులు శాలువా పూలదండలతో అభినందించారు. తన తర్వాతి లక్ష్యం ఎవరెస్టు శిఖరాన్ని చేరడమేనని జ్యోతి ధీమాగా చెబుతోంది.



కిలిమంజారో పర్వతంపై జ్యోతి



జ్యోతిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

సేవ.. చైతన్యం

గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు

అవగాహన పెంచుతున్న విద్యార్థులు

సేవాభావం విస్తరిస్తే అభివృద్ధికి దోహదపడుతుందని విద్యార్థులు చాటుతున్నారు. ప్రస్తుతం చాలా గ్రామాల్లో చైతన్యం లేకపోవటంతో ప్రజలు వెనకబడిపోతున్నారు. ముఖ్యంగా మూఢనమ్మకాలు, పారిశుద్ధ్య లోపం, బాల్యవివాహాలు వంటి అనర్థాలు కొనసాగుతున్నాయి. గ్రామీణుల్లో అక్షరాస్యత తక్కువగా ఉండటంతో ముందడుగు వేయలేకపోతున్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని చూస్తూ ఉండిపోతున్న సందర్భాలు చాలా ఉన్నాయి. ఇలాంటి వాటిని రూపుమాపేందుకు విద్యార్థులు కదం తొక్కుతున్నారు. గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్(జాతీయ సేవా పథకం) శిబిరాలు ఏర్పాటుచేస్తూ తమవంతు సహకారం అందిస్తున్నారు. ఇలాంటి శిబిరాలతో కలుగుతున్న లాభాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

న్యూస్‌టుడే, చేగుంట

శీతాకాలం వచ్చిందంటే చాలు ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ఎంపిక చేసుకున్న గ్రామాల్లో సందడిగా ఉంటుంది. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వారం రోజుల పాటు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహిస్తుంటారు. విద్యార్థులు బృందాలుగా విడిపోయి గ్రామంలో వివిధ రకాల చైతన్య కార్యక్రమాలు చేస్తుంటారు. ముఖ్యంగా స్వచ్ఛభారత్‌లో భాగంగా వీధులు శుభ్రం చేయటం, పిచ్చిమొక్కలు తొలగించడం వంటివి చేస్తుంటారు. చేగుంట, దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఏటా ఈ విషయంలో చురుగ్గా ఉంటున్నారు. తాజాగా దౌల్తాబాద్ జూనియర్ కళాశాలకు చెందిన 90 మంది విద్యార్థులు చేగుంట మండలం బి.కొండాపూర్‌లో వారం రోజుల పాటు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో 45 మంది బాలికలు, 45 మంది బాలురు ఉన్నారు.



చేగుంట మండలం బి.కొండాపూర్‌లో వీధులు శుభ్రం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు



ప్రజల వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తూ..

జాగృతం చేయడమే లక్ష్యం

కేవలం పరిసరాలు శుభ్రం చేయటం, మురికికాల్వలు బాగు చేయటం వంటివి మాత్రమే కాకుండా పలు రకాల చైతన్య కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, ముళ్లపొదలు తొలగింపు వంటివి చేస్తున్నారు. రాత్రివేళ ఇళ్లకు వెళ్లి జనాన్ని జాగృతం చేస్తున్నారు. మూఢనమ్మకాలు, బాణామతి వంటి వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని చెబుతున్నారు. మంత్రాలు, తంత్రాలు ఏమీ ఉండవని వివరిస్తున్నారు. ప్రతి ఇంటిలో తప్పకుండా శౌచాలయం నిర్మించుకోవాలని పదేపదే చెబుతున్నారు. ప్రభుత్వమే రూ.12 వేలు ఇస్తున్నందున కట్టుకునేందుకు ఏమిటి ఇబ్బంది అని ప్రశ్నిస్తున్నారు. అలాగే పింఛన్లు వస్తున్నాయా అని అడుగుతున్నారు. భూగర్భజలాల పెంపు కోసం ప్రతి ఒక్కరు ఇంకుడుగుంతలు నిర్మించుకోవాల్సిన అవసరాన్ని వివరిస్తున్నారు. ప్రతిఒక్కరు చదువుకుని అక్షరాస్యులు కావాలని హితబోధ చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఎంతమంది అక్షరాస్యులు ఉన్నారు.. ఎందరి ఇళ్లలో శౌచాలయాలు, ఇంకుడుగుంతలు ఉన్నాయో సర్వే కూడా నిర్వహిస్తున్నారు. ఇలా చేయడంతో గ్రామస్థుల్లో చైతన్యం కలుగుతోంది. ప్రస్తుతం మెదక్, సిద్దిపేట జిల్లాలో పలుచోట్ల ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు నిర్వహిస్తున్నారు. వాటిలో పాల్గొంటున్న విద్యార్థులు రాత్రివేళ సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటుచేసి పాటలు, నాటికలు ప్రదర్శిస్తున్నారు.

మాలోనూ ఉత్సాహం: ఐశ్వర్య, బైపీసీ



గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో పాల్గొనటం వల్ల మాలో ఉత్సాహం కలుగుతుంది. గ్రామస్థులను చైతన్యం చేస్తూ వారిని ముందుకు తీసుకెళ్తున్నాం. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో కూడా సేవాభావం పెరుగుతుంది. అలాగే ప్రజలు కూడా చైతన్యవంతులు అవుతారనే నమ్మకం ఉంది. అందుకోసం ఉత్సాహంగా ముందుకు కదులుతున్నాం.

పనులు ఎలా చేయాలో తెలిసింది: స్వామి, సీఎస్‌సీ



ఇంటివద్ద పనులు చేయాలంటే ముందుకు వచ్చేవారం కాదు. కానీ ఇప్పుడు వేరే గ్రామానికి వెళ్లి ప్రతి పనిని చేయటం మాలో ఉత్సాహం కలిగించింది. ఇదే ఉత్సాహంతో ముందుకు కదులుతాం. అందరం విద్యార్థులం ఒక దగ్గరే ఉండి జనం కోసం కష్టపడటం సంతోషంగా ఉంది. ఇదే మాలో స్ఫూర్తి నింపింది.

ప్రతి విద్యార్థికి అవసరం: సంపత్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త, దౌల్తాబాద్ కళాశాల



ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రతి ఒక్క విద్యార్థికి అవసరం. ఎన్‌ఎస్‌ఎస్ అంటే చాలామంది ముందుకురావటం లేదు. కానీ వచ్చిన వారు గ్రామాలకు వెళ్లి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ రూపంలో వారికి ప్రజలకు సేవ చేసే అవకాశం కూడా వస్తుంది. మా కళాశాల తరపున ఏటా ఇలాంటి శిబిరం నిర్వహిస్తుంటాం.

ఆధ్యాత్మిక కేంద్రం..

600 ఏళ్ల ఆలయం



పునర్వైభవం సంతరించుకున్న వేణుగోపాలస్వామి ఆలయం



జీర్ణోద్ధరణకు ముందు గాలిగోపురం

వర్గల్ వేణుగోపాలునికి జీర్ణోద్ధరణ వైభవం

నిన్నటిదాకా *శిథిలపథాన నిరాదరణకు గురైన ఆలయం... దాతల దాతృత్వంతో ప్రస్తుతం జీర్ణోద్ధరణకు నోచుకుని పునర్వైభవం సంతరించుకుంది. 600 సంవత్సరాల పురాతన చరిత్ర ఉన్న వర్గల్‌లోని వేణుగోపాలస్వామి ఆలయం ప్రస్తుతం ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతోంది. ఇంత చరిత్ర ఉన్న ఈ ఆలయంలో రెండేళ్ల క్రితం వరకు దీపధూప నైవేద్యాలు కూడా ఇబ్బందికరంగా సాగుతుండేవి. చక్కటి శిల్పకళా సౌందర్యం దెబ్బతినిపోయింది. ఇలాంటి సమయంలో దాతల సహకారంతో గ్రామస్థులు పునరుద్ధరణకు సిద్ధమయ్యారు. గ్రామానికే చెందిన టేకులపల్లి రాంరెడ్డి కుటుంబం జీర్ణోద్ధరణకు ముందుకొచ్చింది. పునర్నిర్మాణ పనులు ఒకవైపు సాగుతుండగానే మరోవైపు రహదారిపై స్వాగత ద్వారం నిర్మాణం మొదలైంది. సుమారు రూ.80 లక్షల వరకు ఖర్చు చేసి ఆలయాన్ని దేదీప్యమానంగా మార్చివేశారు.*

జీర్ణోద్ధరణ పనులు 2016లో ఫిబ్రవరిలో మొదలయ్యాయి. విమాన, గాలిగోపురాలపై దెబ్బతిన్న శిల్పసంపదను పునర్నిర్మించారు. రంగులు, సున్నంతో దెబ్బతిన్న రాతి స్తంభాలు, గోడలను శాండ్ బ్లాస్టింగ్ ద్వారా సరిచేశారు. దెబ్బతిన్న భారీ తలుపులు తొలగించి కొత్తవి ఏర్పాటుచేశారు. రథాన్ని, రథశాలను, కోనేరును కొత్తగా చేశారు. కొత్తగా గోశాలను నిర్మించారు. ఇలా ఆలయం రూపురేఖలు పూర్తిగా మారిపోటంతో సుందరంగా మారింది. జీర్ణోద్ధరించిన ఆలయాన్ని 2017 మే నెలలో చినజీయర్‌స్వామి ప్రారంభించారు. అప్పటినుంచి ఇక్కడి వచ్చే భక్తుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఇప్పటికే వర్గల్ పేరు చెబితే విద్యాధరి ఆలయం గుర్తుకొస్తుంది. ఇప్పుడు వేణుగోపాలుడు కూడా తోడవడంతో వర్గల్ గ్రామం భక్తి భావనలకు చిరునామాగా తయారవుతోంది. ఇక్కడున్న విద్యాధరి ఆలయానికి, ఇదే మండలంలోని నాచగిరి క్షేత్రానికి వచ్చిన భక్తులు పనిలో పనిగా వేణుగోపాలుడి దర్శనానికి వస్తున్నారు. ప్రభుత్వ దేవాదాయశాఖ వారు ఈ ఆలయానికి రూ.67 లక్షలు మంజూరుచేశారు. ఇవి కూడా విడుదలైతే ఆలయ ప్రభ మరింతగా విస్తరిస్తుందని స్థానికులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, వర్గల్

ముగ్గురూ.. ముగ్గురే

కరాటేలో తోబుట్టువుల ప్రతిభ

న్యూస్‌టుడే, గజ్వేల్ అర్బన్

ఏకాగ్రతకు.. ఆత్మరక్షణకు దోహదపడే కరాటే నేర్చుకునేందుకు ఇటీవలి కాలంలో విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. తల్లిదండ్రులూ ఈ దిశగా ప్రోత్సహిస్తున్నారు. గజ్వేల్ పట్టణంలోని ఓ పాఠశాలలో చదివే ముగ్గురు విద్యార్థులు ఇలా కరాటే నేర్చుకుని తక్కువ కాలంలోనే జిల్లా స్థాయి నుంచి జాతీయస్థాయి పోటీల వరకు వెళ్లారు. ఎక్కడ ఏ పోటీ జరిగినా పతకాలు సాధిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. ఆ ముగ్గురూ ఒకే కుటుంబానికి చెందిన వారవడమే విశేషం.



పతకాలు, ప్రశంసాపత్రాలతో సంజయ్, మణిప్రకాశ్, పూజ.. వారి తల్లిదండ్రులు

జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన బునారి మల్లేశం, భవాని దంపతులకు ఇద్దరు కుమారులు సంజయ్, మణిప్రకాశ్; కుమార్తె పూజ ఉన్నారు. ఈ ముగ్గురు ప్రస్తుతం గజ్వేల్ పట్టణంలోని మహతి విద్యానికేతన్ హైస్కూల్‌లో చదువుతున్నారు. సంజయ్, మణిప్రకాశ్‌లు పదో తరగతి చదువుతుండగా, పూజ ఏడో తరగతి చదువుతోంది. తండ్రి మల్లేశం వ్యాపారి కాగా, తల్లి భవాని గృహిణి. పాఠశాలలో 2013 నుంచి ఆసక్తి ఉన్న కొందరికి కరాటేలో శిక్షణ ఇప్పించడం ప్రారంభించారు. తాము కూడా నేర్చుకుంటామని వీరు తల్లిదండ్రులకు చెప్పడం, వారు ఒప్పుకోవడంతో అప్పటినుంచి నేటివరకు పలు పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తూనే ఉన్నారు. మొదటినుంచి వర్గల్ మండలం మజీదుపల్లి మదిర బొర్రగూడెంకు చెందిన కె.సురేశ్ వద్ద శిక్షణ పొందుతున్నారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిది

- సంజయ్, మణిప్రకాశ్, పూజ

కరాటే నేర్చుకుంటామని మొదట చెప్పగానే చదువును అశ్రద్ధ చేయవద్దని అమ్మానాన్న సూచించారు. వారి ప్రోత్సాహం మరువలేనిది. జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పతకాలు సాధిస్తున్నాం. మాకు శిక్షకుడు, పాఠశాల ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను నిరంతరం పాటిస్తుండటంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా కరాటేలో ప్రావీణ్యం పొందుతున్నాం. భవిష్యత్‌లో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పతకాలు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆత్మరక్షణకు, ఆత్మవిశ్వాసం పెంచుకునేందుకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యార్థులంతా నేర్చుకోవాలి.

బంగారు పతకాల 'సంజయ్'..

● హైదరాబాద్‌లోని పీజేఆర్ ఇండోర్ స్టేడియంలో 2013లో జరిగిన 13వ కేబీఐ జాతీయస్థాయి ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించాడు. ● 2014 జనవరిలో గజ్వేల్‌లో జరిగిన రెండో రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో బంగారుపతకం. ● 2014లో హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో రాష్ట్ర బుడోకాన్ పోటీల్లో కుమితె విభాగంలో విజేత. ● 2014 నవంబరులో గజ్వేల్‌లో జరిగిన రాష్ట్రస్థాయిలో ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో కుమితె విభాగంలో బంగారు, కటాఫ్ విభాగంలో వెండి పతకం. ● 2015లో హైదరాబాద్‌లో జరిగిన కేబీఐ ఆసియా కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో కుమితె, కటాఫ్ విభాగాల్లో బంగారు పతకాలు. ● 2016లో నల్గొండలో జరిగిన 3వ స్టూడెంట్ ఒలంపిక్స్ స్టేట్ గేమ్స్ పోటీల్లో బంగారు పతకం. ● 2016 ఆగస్టులో కోల్‌కతాలో జరిగిన ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం. ● 2017 డిసెంబరులో దిల్లీలో జరిగిన 63వ స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి పోటీలో కుమితెలో కాంస్య పతకం.

మణిప్రకాశ్ మెరుపులు

■ 2013 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో జరిగిన 13వ కేబీఐ నేషనల్స్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలో కుమితె, కటాఫ్ విభాగాల్లో బంగారు పతకాలు.

■ 2014 ఆగస్టులో హైదరాబాద్ అమీర్‌పేటలో జరిగిన తెలంగాణ బుడోకాన్ కరాటే టోర్నీలో కుమితెలో బంగారు పతకం. ■ 2014 జనవరిలో గజ్వేల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో కుమితెలో వెండి పతకం. ■ 2014 నవంబరులో గజ్వేల్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో కుమితె విభాగంలో బంగారు పతకం. ■ 2014 నవంబరు చివరి వారంలో తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగిన కేబీఐ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ టోర్నీలో కుమితె విభాగంలో వెండి పతకం.

పూజ పతకాలు ఇలా..

◆ 2013 ఫిబ్రవరిలో హైదరాబాద్ చందానగర్‌లో జరిగిన నేషనల్స్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో కుమితె విభాగంలో బంగారు పతకం. ◆ 2014 ఫిబ్రవరిలో వైజాగ్‌లో జరిగిన ఏపీ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ వైజాగ్ స్టీల్ కప్ పోటీలో కుమితె విభాగంలో బంగారు, కటాఫ్ విభాగంలో కాంస్య పతకాలు. ◆ 2014 ఆగస్టులో హైదరాబాద్ అమీర్‌పేటలో జరిగిన తెలంగాణ బుడోకాన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో కుమితెలో కాంస్యం. ◆ 2014 నవంబరులో గజ్వేల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో కుమితెలో బంగారు పతకం.



నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ '2018' ఆకృతిలో కూర్చుని అలరించిన సిద్దిపేటలోని ఆంబిటస్ పాఠశాల విద్యార్థులు



ఇళ్ల ముంగిట రంగుల ముగ్గులు వేసి కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు మహిళలు, యువతులు సిద్ధమవుతున్నారు. వారిని ఆకర్షించేలా తూప్రాన్‌లో ఓ వ్యాపారి ఇలా రంగులు ప్రదర్శించి విక్రయిస్తున్నాడు.

గౌతమి.. కాకినాడ.. మచిలీపట్నం

మూడు రైళ్లకు పచ్చజెండా!

లింగంపల్లి నుంచి వెళ్లేవారికి వెసులుబాటు ● కొత్త సంవత్సరం మొదట్లోనే సాకారం..

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే

పల్నాడు ఎక్స్‌ప్రెస్ వికారాబాద్ నుంచి నడుపుతూ లింగంపల్లి హాల్ట్ ఇస్తే ఏమన్నా ప్రయోజనం ఉంటుందా.. అని గతంలో రైల్వే అధికారులు తర్జనభర్జన పడ్డారు.. ఇప్పుడా రైలుకి ఎంత డిమాండ్ అంటే జనం అష్టకష్టాలు పడి సికింద్రాబాద్ వెళ్లి రైలుఎక్కడం కంటే వెనక్కి లింగంపల్లి వెళ్లి ఎక్కడం మంచిదని కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంతాలనుంచి సైతం వెనక్కి వచ్చి ఎక్కుతున్నారు.. అంటే ఎంతగా అనుకూలంగా భావిస్తున్నారో చెప్పనక్కరలేదు.

ఇదే కోవలో... లింగంపల్లిలో వివిధ రైళ్ల హాల్ట్ కోరుతూ ప్రజానీకం పెద్దయెత్తున వినతిపత్రాలు ఇవ్వడం.. అధికారులు అయిష్టంగా నాన్చి నాన్చి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. ఇప్పటివరకు లింగంపల్లి స్టేషన్‌లో హాల్ట్‌ఇచ్చిన ఏ రైలుకీ ఆదరణ లేకుండా పోయిన సందర్భం లేదని రైల్వే అధికారులే ఒప్పుకొంటున్న పరిస్థితి. ఇంతగా ఆదరణ ఉన్నా రైల్వే ఉన్నతాధికారుల నాన్చుడు ధోరణి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతోంది. ప్రతి రైలు విషయంలో పోరాడి పెద్దయెత్తున వినతిపత్రాలు అందించడం.. ప్రజాప్రతినిధులు మొండిగా పూనుకుంటే తప్పితే శేరిలింగంపల్లి నియోజకవర్గంతో పాటు చుట్టు పక్కలఉన్న నగర, శివారు ప్రాంతాల ప్రయాణికుల కష్టాలు తీరడం లేదు. ఎట్టకేలకు.. లింగంపల్లి విషయంలో కొత్తరైళ్ల హాల్టింగ్, ప్రారంభం విషయంలో సానుకూల పరిణామాలు కనిపిస్తున్నాయి.

మరికొన్ని రైళ్లకు అవకాశం

ఇంకా డిమాండ్ ఉన్న పలు రైళ్లకు లింగంపల్లిలో హాల్ట్ ఇస్తే ప్రయాణికులకు ప్రయోజనం కలగనుంది. ఇందులో రాజ్‌కోట్ ప్రధానమైంది. ఈ రైలు హాల్ట్ ఇస్తే మూడు ఉత్తరాది రాష్ట్రాలకువెళ్లేవారికి అవకాశం ఏర్పడి భారీ ప్రయోజనం కలగనుంది. హుస్సేన్‌సాగర్ రైలుకూ హాల్ట్ ఇస్తే ప్రయోజనం. గతంలో సికింద్రాబాద్ నుంచి ప్రయాణించే డెల్టా ఫాస్ట్ ప్యాసింజర్‌ని సికింద్రాబాద్‌లో ట్రాక్‌లో ఇబ్బందితో కాచిగూడకు మార్చారు. దీన్ని లింగంపల్లినుంచి నడిపినా... ఆపై నుంచి తీసుకొచ్చి హాల్ట్ ఇచ్చినా అతితక్కువ ధరతో ప్రయాణించాడానికి సామాన్యులకు వెసులుబాటు కలిగించినవారవుతారు. ఇక సికింద్రాబాద్ నుంచి వెళ్లే జన్మభూమి, ఇంటర్‌సిటీ స్పెషల్ తదితర రైళ్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. వీటిని లింగంపల్లినుంచి నడిపితే శివారు ప్రజానీకానికి ఎంతో ఊరట అందించినట్టే. జీఎం ఆయా ప్రధాన రైళ్లపైనా సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రయాణికులు భావిస్తున్నారు.



జీఎం రాకతో చిగురించిన ఆశలు

దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ రాకతో వివిధ అంశాలపై ఆశలు చిగురిస్తున్నాయి. లింగంపల్లి రైల్వేస్టేషన్‌నుంచి పలు రైళ్లు ఆరంభం కావడం.. ఇటుగా వెళ్లే పలు రైళ్లు హాల్ట్ ఇవ్వడానికి ఆస్కారం ఉందని అంచనా వేస్తున్నారు. వివిధ సమస్యల పరిష్కారం, పలు రైళ్ల ఏర్పాటు కోరుతూ ప్రజానీకం, ప్రజాప్రతినిధులనుంచి పెద్దసంఖ్యలోనే వినతులు జీఎంకు అందాయి. ఈ నేపథ్యంలో త్వరలోనే లింగంపల్లిలో హాల్టింగ్‌తోపాటు ఇక్కడి నుంచి పలు రైళ్లు ఆరంభమవుతాయని భావిస్తున్నారు. ప్రధానంగా మెయింటెన్స్ యార్డు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. వీలైనంత తక్కువ వ్యవధిలో పూర్తిచేయాలని అధికారులు భావిస్తున్నారు. నిజానికి జీఎం రాక సందర్భంగా యార్డుకి సంబంధించిన ఒక ట్రాక్ ప్రారంభోత్సవం చేయించాలని అధికారులు భావించారు. చిన్నచిన్న పనులు పెండింగ్ ఉండటం, సాంకేతిక లోపాల నేపథ్యంలో ఇది కార్యరూపం దాల్చలేదు. యార్డు పూర్తికావడమే ఆలస్యం గౌతమీ ఎక్స్‌ప్రెస్, కాకినాడ ఎక్స్‌ప్రెస్‌లు లింగంపల్లి నుంచే ఆరంభం చేయాలని అధికారులు ఒక నిర్ణయానికి వచ్చారు. సికింద్రాబాద్ నుంచి వెళ్లే మచిలీపట్నం రైలును బీదర్ వరకు పొడిగింపు ఇవ్వాలని భావిస్తున్నారు. దీనికి లింగంపల్లిలో హాల్ట్ ఇవ్వనున్నారు. ఇలా మూడు రైళ్లు కొత్తగా కొత్త సంవత్సరం ప్రారంభంలోనే అందుబాటులోకి రానున్నాయి.

మీరు ఏ కాలేజ్?

● పరీక్షల్లో 'కొత్త' ముఖాలు!
● తరగతిలో కనిపించరు.. వారికీ పూర్తి హాజరు
● గుట్టుగా కొన్ని కళాశాలల్లో అక్రమాలు

ఈనాడు, హైదరాబాద్



'మీరు ఏ కాలేజ్.. మిమ్మల్ని మా కళాశాలలో ఎప్పుడూ చూడలేదు.. తరగతి గదిలోను ఎన్నడూ కనిపించలేదు..' అంటూ పరీక్ష గదిలో తమతోపాటు పరీక్షలు రాస్తున్న పలువురు విద్యార్థులు ఇలా పలకరించుకుంటున్నారు. ఒకరితో మరొకరు కాస్త చనువుగా మాట్లాడుకుంటే పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తమ కళాశాల యాజమాన్యం ఇలాంటి అక్రమాలు కూడా చేస్తోందా.. అని పలువురు విద్యార్థులు విస్తుపోతున్నారు. గ్రేటర్ పరిధిలోని చాలా కళాశాలలు విద్యార్థుల హాజరు విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నాయి. హాజరుపట్టీల్లో పేర్లు ఉంటాయి. వారు ఎప్పుడూ తరగతులకు హాజరుకారు.. పరీక్షలప్పుడు మాత్రమే పలువురు విద్యార్థులు కనిపిస్తున్నారు. దీనివెనుక రూ. లక్షలు చేతులు మారుతున్నాయి. ఒక్కో విద్యార్థినుంచి ఏడాదికి రూ.10వేల నుంచి రూ.50వేలవరకు పలు కళాశాలలు వసూలుచేస్తున్నాయి. ఇలా మూడేళ్లు లేదా నాలుగేళ్ల కోర్సు పూర్తయ్యేవరకు ఏటా ఎంత చెల్లించాలో ఆయా కళాశాలల యాజమాన్యంతో పలువురు విద్యార్థులు ముందే ఒప్పందం చేసుకుంటున్నారు. ఆ ప్రకారం పలువురు విద్యార్థులు ఎప్పుడూ తరగతులకు వెళ్లకుండానే పూర్తి హాజరు వేయించుకుంటున్నారు. విశ్వవిద్యాలయాలు 75శాతం హాజరు తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇలాంటి అక్రమాలు గుట్టుగా సాగిపోతున్నాయి. ఆయా కళాశాలలకు గుర్తింపు ఇస్తున్న విశ్వవిద్యాలయాలకు విద్యార్థుల గైర్హాజరు విషయం తెలియకుండా సంబంధిత కాలేజీ యాజమాన్యాలు పక్కా ప్రణాళికను అమలుచేస్తూ ఏటా రూ. లక్షల్లో సొమ్ముచేసుకుంటున్నాయి. ప్రభుత్వ ఫీజు రీఎంబర్స్‌మెంటు పథకానికి అర్హులైన అభ్యర్థులు తరగతులకు గైర్హాజరైతే.. వారికి వచ్చే ఫీజు పూర్తిమొత్తం ఆయా కళాశాలలే ఉంచేసుకుంటున్నాయి.

తనిఖీ వేళ దొరక్కుండా..

ఉస్మానియా, జేఎన్‌టీయూహెచ్, జేఎన్‌ఏఎఫ్‌ఏయూ గుర్తింపుతో నడుస్తున్న గ్రేటర్ పరిధిలోని పలు కళాశాలలు విద్యార్థుల గైర్హాజరును సొమ్ము చేసుకుంటున్నాయి. తరగతులకు సక్రమంగా హాజరుకాని విద్యార్థుల పేర్లు హాజరుపట్టికలో చివర్లో చూపిస్తున్నాయి. తరగతి గదిలో వీరి పేర్లను అధ్యాపకులు పిలవరు. దీంతో సక్రమంగా తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు హాజరులోని అక్రమాల విషయం తెలియట్లేదు. కొన్ని కళాశాలల్లో గైర్హాజరు విద్యార్థుల పేర్లను హాజరుపట్టికల్లో పరీక్షలకు ముందుమాత్రమే చేర్చి హాజరును నమోదు చేస్తున్నట్లు సమాచారం. ఆన్‌లైన్ బయోమెట్రిక్ హాజరు విధానం అమలుచేస్తే కళాశాలల అక్రమాలకు అడ్డుకట్టపడుతుందని నిపుణులు వివరిస్తున్నారు.

పీజీ కోర్సుల్లో జయప్రదం..

2016-17 విద్యాసంవత్సరం నుంచి పీజీ కోర్సులకు జేఎన్‌టీయూహెచ్ అమలు చేస్తున్న బయోమెట్రిక్ హాజరు విధానం విజయవంతంగా నడుస్తోంది. ఇంజినీరింగ్ అనంతరం ఉద్యోగాల్లో చేరినవారు ప్రమోషన్ కోసం ఎంటెక్ ఎంటెక్‌లో చేరిపోయి పరీక్షలకు మాత్రమే వెళ్లేవారు. హాజరు సమస్య లేకుండా కళాశాలలకు సొమ్ము చెల్లించేవారు. పట్టా వచ్చేసిన తర్వాత దీనిని చూపించి మరో కంపెనీలో దరఖాస్తు చేసుకొని ఎక్కువ జీతమున్న ఉద్యోగాలు సాధించేవారు. ఈ వ్యవహారాలు జేఎన్‌టీయూహెచ్ దృష్టికి వెళ్లడంతో బయోమెట్రిక్ హాజరు విధానం తీసుకొచ్చింది. దీంతో ఇలాంటి అక్రమాలకు తెరపడింది. ఇంజినీరింగ్, బీకాం, బీఎస్సీ, బీఏ తదితర డిగ్రీ కోర్సుల్లో మాత్రం ప్రస్తుతం జోరుగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కోర్సులు చేస్తూనే పలువురు అభ్యర్థులు ఉద్యోగాలు చేసుకుంటున్నారు. కళాశాలల అక్రమాలకు తెరపడాలంటే కచ్చితంగా ఆన్‌లైన్ బయోమెట్రిక్ విధానం అమలుచేయాల్సిందేనని నిపుణులు సూచిస్తున్నారు.

అటానమస్ కళాశాలల్లోనే అధికం..

హాజరు విషయంలో జేఎన్‌టీయూహెచ్ కొంతకాలంగా కఠినంగా వ్యవహరించడంతో కొందరు విద్యార్థులు అటానమస్ కళాశాలలను ఎంచుకుంటున్నారు. వీటిల్లో కొన్ని కళాశాలలు నిబంధనలు కచ్చితంగా పాటిస్తున్నా.. కొన్ని మాత్రం గైర్హాజరు విద్యార్థుల నుంచి భారీగానే నగదు వసూలుచేస్తున్నాయి. విద్యార్థులు పరీక్షలు రాయాలంటే 75శాతం హాజరుఉండాలి. వైద్యపరంగా సమస్య ఉంటే 10శాతం అదనపు మినహాయింపు ఇస్తారు. అంటే విద్యార్థికి 65శాతం హాజరుఉంటేనే పరీక్షలు రాసేందుకు అర్హులు. కొందరు విద్యార్థులు అప్పుడప్పుడు వస్తుండగా, మరికొందరు మాత్రం అసలు కళాశాల ముఖమే చూడట్లేదు. వీరినుంచి పలు అటానమస్ కళాశాలలు భారీగా సొమ్ములను వసూలు చేసుకుంటున్నాయి. 30శాతం అంతకంటే హాజరు తక్కువ వచ్చినవారి నుంచి రూ.10వేలనుంచి రూ.20వేలు వరకు ఆయా కళాశాలల యాజమాన్యాలు వసూలుచేస్తున్నట్లు పలువురు విద్యార్థులు వివరిస్తున్నారు.

ఖాకీ.. అప్రమత్తం!

● నగరంలో మత్తు మాఫియా ఆగడాలు
● మూడేళ్లలో మూడురెట్లు పెరిగిన కేసులు

ఈనాడు, హైదరాబాద్

చాపకింద నీరులా విస్తరిస్తున్న మత్తు మాఫియా పోలీసులకు సవాల్ విసురుతోంది. సాధారణ నేరాల సంఖ్య తగ్గినా ఏటేటా మాదక ద్రవ్యాల రవాణా కేసులు పెరగటం ఆందోళన కలిగిస్తోంది. గుట్టుగా నగరానికి చేరుతున్న నిషేధిత మందులను కట్టడి చేసేందుకు పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. కొత్త సంవత్సర వేడుకల్లో జోష్ నింపేందుకు పలు పబ్‌లు, ప్రయివేటు పార్టీల్లో మత్తు మందులను దిగుమతి చేసుకుంటున్నారు. అంతర్జాలం, కొరియర్ తదితర మార్గాల్లో తేలికగా చేరటంతో కట్టడి చేయటం ఇబ్బంది మారింది. దీన్ని అవకాశం చేసుకుని ఇప్పటికే మాదక ద్రవ్యాల సరఫరాదారులు నగరంపై గురి పెట్టారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు యంత్రాగం చర్యలు చేపట్టింది. మత్తు రాకెట్‌పై నిఘా పెంచింది. డిసెంబరు 31వ తేదీ రాత్రి నుంచి జనవరి 1వ తేదీ సాయంత్రం వరకూ నగరవ్యాప్తంగా తనిఖీలు చేపట్టనున్నారు. వేడుకలు జరిగే పబ్‌లు, హోటల్స్, రిసార్ట్స్ యాజమాన్యాలు, ఈవెంట్ నిర్వాహకులకు పోలీసులు ముందస్తు హెచ్చరికలు జారీచేశారు. వేడుకల్లో పాల్గొన్న వారిని సురక్షితంగా ఇంటికి చేరాల్సిన బాధ్యత నిర్వాహకులు తీసుకోవాలని పోలీసు అధికా



రులు స్పష్టం చేశారు. గతేడాది తీసుకున్న ముందస్తు చర్యలు మంచి ఫలితాలు ఇవ్వటంతో ఈ ఏడాది కూడా వాటినే అమలు చేయనున్నారు. ఒక్క రోడ్డు ప్రమాదం జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

కెల్విన్. మైక్ కమింగ్

ఈ ఏడాది జులైలో పాఠశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న కెల్విన్‌ను అరెస్ట్ చేశారు. దీంతో అప్పటి వరకూ పబ్‌లు కేంద్రంగా మాదక ద్రవ్యాల వ్యాపారం సాగుతుందని భావించిన పోలీసు యంత్రాంగానికి ఇది ఊహించని షాక్‌గా మారింది. తీగలాగితే డొంక కదలినట్లుగా తెలుగు సినీ పరిశ్రమతో మత్తు మాఫియాకున్న సంబంధాలు వెలుగు చూశాయి. ఐటీ కంపెనీ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తున్న నెదర్లాండ్స్‌కు చెందిన మైక్‌కమింగ్ విషయం వెలుగులోకి రావటం సంచలనం రేకెత్తించింది. తేలికగా రవాణా చేస్తూ యువతను మత్తుకు బానిసలుగా మార్చే ఎల్‌ఎస్‌డీ భారీగా నగరంలోకి చేరుతున్నట్లు పోలీసులు దర్యాప్తులో నిర్ధారించారు. శివారు ప్రాంతాల్లో ఖాయిలా పడిన ఫార్మా కంపెనీలు, పరిశ్రమలను లీజుకు తీసుకుని యదేచ్ఛగా మత్తుపదార్థాలు తయారు చేస్తున్నారు. బెంగళూరు, గోవా, ముంబై తదితర నగరాలకు ఇక్కడ నుంచే ముడిసరుకు సరఫరా చేస్తున్నారు.

ఓపీఎం.. గంజాయి

ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం భారతదేశం చేరిన నైజీరియన్స్ మత్తు మాఫియాలో కీలకం గా మారారు. డ్రగ్స్‌కు అలవాటుపడిన యువకులను ఏజెంట్లుగా మార్చుకుని వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. పోలీసు నిఘా నామమాత్రంగా ఉండటంతో దర్జాగా మాదకద్రవ్యాలను రవాణా చేస్తున్నారు. తక్కువ ఖర్చుతో మత్తు, ఆదాయాన్ని సంపాదించే గంజాయి నగరంలోకి భారీగా సరఫరా అవుతోంది. మూడేళ్ల క్రితం 274.8 కిలోలు గంజాయి పట్టుబడితే ఈ ఏడాది అది 914.7 కిలోలకు చేరటమే ఇందుకు నిదర్శనం. కేసుల సంఖ్య కూడా మూడేళ్లలో మూడు రెట్లు పెరిగింది. హెరాయిన్, బ్రౌన్‌షుగర్ మినహా అన్ని రకాల మాదకద్రవ్యాలు భారీగా నగరానికి చేరుతున్నాయనేందుకు నమోదైన కేసులే ప్రత్యక్ష సాక్ష్యం.

పైసా వ'సూల్'



ఏటా పది శాతం పెంపు సూచన ● సిఫారసులపై తల్లిదండ్రుల అభ్యంతరం



పాఠశాలల్లో ఫీ'జులుం'కు వంత పాడిన అధ్యయన కమిటీ!

ఈనాడు, హైదరాబాద్

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రొ. తిరుపతిరావు కమిటీ నివేదిక ఎట్టకేలకు ఖరారైంది. తల్లిదండ్రుల సంఘాల ఆందోళనల నేపథ్యంలో పురుడు పోసుకున్న ఈ కమిటీ ఆగుతూ.. సాగుతూ ఏడాది చివర్లో తుది ప్రతిపాదనల్ని సిద్ధం చేసింది. ఈ కమిటీ సిఫారసుల కోసం ఇప్పటివరకు వేయికళ్లతో ఎదురుచూసిన తల్లిదండ్రుల సంఘాలకు మాత్రం తీవ్ర నిరాశ కలిగిందనే చెప్పొచ్చు. సిఫారసులకు ఆమోదం లభిస్తే ఎక్కువ ప్రభావితమయ్యేది రాజధానితోపాటు శివారు జిల్లాల తల్లిదండ్రులే కావడం ప్రాధాన్యం సంతరించుకొంది.

ఏటా పెంపునకు సై

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని పలు ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థల్లో రుసుం అధికంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఎప్పట్నుంచో ఉన్నాయి. ఎల్‌కేజీ, యూకేజీలకే ఇంజినీరింగ్ కళాశాలల రుసుం కంటే అధికంగా ఉందని, దేశంలో ఏ మెట్రో నగరంలోనూ ఈ తరహా ఫీజులు లేవని తల్లిదండ్రులు వాపోతున్నారు. కొన్ని విద్యాసంస్థలైతే రూ. 3-4లక్షల వార్షిక రుసుం వసూలు చేస్తున్నాయని ఏళ్ల తరబడిగా దుమారం రేగుతోంది. దీనిపై గత పదేళ్లుగా హైదరాబాద్ స్కూల్ పేరెంట్స్ అసోసియేసన్(హెచ్ఎస్‌పీఏ) పోరాటం చేస్తోంది. ఈ నేపథ్యంలో రుసుం నియంత్రణపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి వైఎస్ ప్రభుత్వం జీవో నం.42, 91ను జారీ చేసింది. ఈ జీవోలపై ప్రైవేటు యాజమాన్యాలు హైకోర్టు, సుప్రీంకోర్టులనూ ఆశ్రయించారు. దీంతో గత ఏడాది హెచ్ఎస్‌పీఏ మరోమారు న్యాయస్థానాన్ని ఆశ్రయించి కొన్ని విద్యాసంస్థలు వసూలు చేసిన రుసుంకు సంబంధించి రశీదులతో కూడిన ఆధారాల్ని సమర్పించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని సుమారు 150 ప్రైవేటు పాఠశాలల్లో వసూళ్లు, వ్యయాలపై విద్యాశాఖ హైదరాబాద్ సంయుక్త సంచాలకుడి నేతృత్వంలో తనిఖీలు చేపట్టారు. మరికొన్ని రోజుల్లోనే ఈ నివేదికను హైకోర్టుకు సమర్పించనున్నారు. మరోవైపు హెచ్ఎస్‌పీఏ ఆందోళనల దృష్ట్యా రుసుం నియంత్రణపై అధ్యయనానికి గత ఏడాది ప్రొ. తిరుపతిరావు కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీలో హెచ్ఎస్‌పీఏతోపాటు తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్(టీపీఏ) ప్రతినిధులకూ ప్రాతినిధ్యం కల్పించారు. ఈ కమిటీ తుది నివేదికను శనివారం ప్రభుత్వానికి సమర్పించనుంది. ఈనేపథ్యంలో కమిటీ సిఫారసుల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఎవరి అనుమతి అవసరం లేకుండా యాజమాన్యాలు ఏటా పది శాతం వరకు రుసుం పెంచుకోవచ్చనే సిఫారసుపై తల్లిదండ్రుల సంఘాలు మండిపడుతున్నాయి. గతంలో వైఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారం ఒకసారి రుసుం పెంచిన తర్వాత మరో మూడేళ్ల వరకు ఎలాంటి పెంపునకు అనుమతి ఉండేది కాదు. తాజా సిఫారసు అందుకు భిన్నంగా ఉండటంతోపాటు అనధికారింగా రుసుం వడ్డనకు దారులు తెరిచినట్లయిందని సంఘాలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు విద్యాశాఖకు భగవద్గీతగా చెప్పే జీవో నం.1కు తాజా సిఫారసులు తూట్లు పొడుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ జీవో ప్రకారం తల్లిదండ్రుల నుంచి యాజమాన్యాలు వసూలు చేసే రుసుం నుంచి కేవలం అయిదు శాతం మాత్రమే లాభంగా తీసుకునే వీలుంది. మరోవైపు ఆ రుసుంలో 50శాతం తప్పనిసరిగా ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాల్సి ఉంటుంది. తాజా సిఫారసులు ఈ నిబంధనలను తుంగలో తొక్కుతుండటంతో యాజమాన్యాలకు అనుకూలంగా కమిటీ వ్యవహరించందని సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి.



మూడు జిల్లాలపై అధిక ప్రభావం

కమిటీ సిఫారసులు ఎలా ఉన్నా ఎక్కువగా ప్రభావితమయ్యేది మాత్రం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలే. తెలంగాణ రాష్ట్రంలో 30శాతానికిపైగా కుటుంబాలు ఈ మూడు జిల్లాల్లోనే ఉండటం.. ఈ జిల్లాల్లో సుమారు 15లక్షల వరకు విద్యార్థులు ఉండటంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా ఆ ప్రభావం ఈ కుటుంబాలపై ఎక్కువగా పడనుంది. మరి కమిటీ సిఫారసులకు యథాతథంగా అమలు చేస్తుందా..? లేదా సంఘాల అభ్యంతరాల నేపథ్యంలో ఏమైనా మార్పులు చేస్తుందా..? అనేది తేలాల్సి ఉంది. మరోవైపు కమిటీ సిఫారసుల్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంఘాలు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే పరిస్థితి ఎలా ఉండనుందనే అంశంపై ఉత్కంఠ నెలకొంది.

మురుగు నీటి శుద్ధికి

నిధుల గండం!



అంబర్‌పేటలో గతంలో నిర్మించిన ఎస్టీపీ

ఈనాడు, హైదరాబాద్

● కొత్త ఎస్టీపీల నిర్మాణ వ్యయం రూ.1200 కోట్లు

● యాన్యుటీ పద్ధతిలో వెళ్లాలని తాజా యోచన

గ్రేటర్ వ్యాప్తంగా నిత్యం వెల్లువెత్తుతున్న భారీ మురుగు నీటిని శుద్ధి చేయడానికి నిధుల గండం వెంటాడుతోంది. దాదాపు రూ. 1200 కోట్లు వరకు కొత్త మురుగు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి అవసరమవుతాయని డీపీఆర్‌లో తేల్చారు. ప్రస్తుతం జలమండలి ఆర్థిక పరిస్థితి చూస్తే ఈ నిధుల సమీకరణ కష్టసాధ్యమే. ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు కూడా అనుమానమేనని అధికారులు చెబుతున్నారు. ఈ దశలో కొత్త ఎస్టీపీల నిర్మాణం ఒకింత సందిగ్ధంగానే కన్పిస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్టు కూడా యాన్యుటీ పద్ధతిలో చేపడితే ఎలా ఉంటుందనే కోణంలో యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అవుటర్ రింగ్ రోడ్డు గ్రామాల తాగునీటి విస్తరణ ప్రాజెక్టు, కేశవాపూర్ వద్ద పది టీఎంసీల జలాశయం నిర్మాణం కూడా యాన్యుటీ విధానంలో చేపడుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తొలుత గుత్తేదారు సంస్థ ప్రాజెక్టు కోసం నిధులు వెచ్చిస్తుంది. తర్వాత నిర్ణీత కాలా వ్యవధిలో వడ్డీతో సహా సదరు సంస్థకు జలమండలి వాయిదా పద్ధతిలో తిరిగి చెల్లింపులు చేస్తుంది. కొత్త ఎస్టీపీలను కూడా ఇదే విధానంలో చేపట్టేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. కాదంటే కొత్త ఎస్టీపీల నిర్మాణం ఇప్పట్లో సాధ్యమయ్యేలా కన్పించడం లేదని అంటున్నారు.

కొత్త ఎస్టీపీలు ఇక్కడే

ప్రాంతం	సామర్థ్యం (ఎంఎల్‌డీలు)
అంబర్‌పేట	142
నాగోలు	140
నల్లచెరువు	80
హైదర్షాకోట్	30
అత్తాపూర్	70
మీలారం	06
ఫతేనగర్	30
ఐడీపీఎల్ టౌన్‌షిప్	59
నాగారం	29
కుంట్లూరు	24

జలమండలి లెక్కలు ప్రకారం ప్రస్తుతం నిత్యం 1400 మిలియన్ లీటర్ల మురుగు ఉత్పత్తి అవుతుంటే...అందులో 700 మిలియన్ లీటర్లు మాత్రమే శుద్ధి చేస్తున్నారు. మిగతా మురుగులో 90 శాతం మూసీలో ఎలాంటి శుద్ధి లేకుండా చేరుతోంది. ఇందులో రసాయన పారిశ్రామిక వ్యర్థాలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మురుగు శుద్ధి కేంద్రాలతోపాటు కొత్తవి నిర్మించాలనేది తాజా యోచన. ప్రస్తుతం నాగోలు, అంబర్‌పేట, నల్లచెరువు, ఫతేనగర్, నాగారం తదితర ప్రాంతాల్లో ఎస్టీపీలు ఉన్నాయి. వీటి నిర్మాణ సమయంలో భవిష్యత్తులో వచ్చే మురుగును పక్కాగా అంచనా వేయడంలో విఫలమైనట్లు ప్రస్తుతం వీటిని చూస్తే అవగతమవుతోంది. అంబర్‌పేట ఎస్టీపీలో అంచనా కంటే రెండు, మూడింతలు మురుగు వస్తోంది. కూకట్‌పల్లి నాలా మళ్లింపు తర్వాత రసాయన వ్యర్థాలు ఇందులో కలిసి పోతున్నాయి. దీంతో ఎలాంటి శుద్ధి లేకుండానే మూసీలో కలుస్తోంది. చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా కూకట్‌పల్లి, జీడిమెట్ల తదితర ప్రాంతాల నుంచి వస్తున్న మురుగులో పారిశ్రామిక, రసాయన వ్యర్థాలు విచ్చలవిడిగా కలిసిపోతున్నాయి. ఇవి నేరుగా మూసీలో చేరుతుండటంతో మురికి కూపంలా మారుతోంది. ఈ జలాల దిగువ ప్రాంతాలకు చేరి అక్కడ భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. ఈ నీటితో పండిస్తున్న పంటలు, కారగూరల్లో రసాయన వ్యర్థాలు ఉన్నట్లు అధ్యయనాల్లో సైతం గుర్తించారు. మూసీ ప్రక్షాళన పేరుతో నదిలో కలిసే అన్ని రకాల వ్యర్థ జలాలను శుద్ధి చేయాలని నిర్ణయించారు. పాత వాటితోపాటు కొత్త ఎస్టీపీలను నిర్మించాలనేది యోచన. అయితే నిధుల గండం వల్ల పనులు ముందుకు పడటం లేదు. ఇప్పటికే ప్రాజెక్టు నివేదిక తయారీలో జలమండలి తీరుపై కూడా విమర్శలు ఉన్నాయి. గతంలో డీపీఆర్ చేసిన సంస్థకే ఎలాంటి టెండర్లు లేకుండా పనులు అప్పగించడం కూడా విమర్శలకు దారి తీసింది. క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూసి మురుగును పకడ్బందీగా అంచనా వేసి...ఆ మేరకు కొత్త ఎస్టీపీలు చేపట్టాలి. ఈ పనులు ఎంత పకడ్బందీగా జరుగుతున్నాయో ఉన్నతాధికారులకే తెలియాలి. ఇప్పటికైనా నిధులతోపాటు ఎస్టీపీల నిర్మాణంలో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

పర్యవేక్షణ పక్కాగా..

ఈనాడు, హైదరాబాద్

- ఆరోగ్య ఉపకేంద్రానికి ఎంత మంది గర్భిణులు వచ్చారు..?
- ఎంత మందికి వైద్య పరీక్షలు చేశారు...?
- ఆరోగ్య ఉపకేంద్రాలు ఎన్ని రోజులు ఏ వేళల్లో తెరిచి ఉంటున్నాయి.?
- పర్యవేక్షణ సిబ్బంది నిజంగా ఉపకేంద్రాలకు వెళ్లి పరిశీలించి వస్తున్నారా..?....

● వైద్య సేవలపై నిఘాకు యాప్

● ఆరోగ్య ఉపకేంద్రాలపై కన్ను

● సాంకేతికతతో మెరుగైన సేవలు

ఇలాంటి ప్రశ్నలు అడిగితే ఇప్పటివరకూ వైద్య ఆరోగ్య శాఖలో కచ్చితమైన లెక్కలు దొరకడం కష్టమే. ..అయితే ఇప్పుడు ఈ పరిస్థితికి బ్రేకులు వేసేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. వైద్య ఆరోగ్య శాఖ సాంకేతికతను సొంతం చేసుకుంటోంది. కొత్తగా యాప్‌ను రూపొందించుకొని పర్యవేక్షణను పక్కాగా చేసేందుకు సిద్ధమవుతున్నారు.

ఆరోగ్య ఉపకేంద్రాలే కీలకం..

నగర శివారులు సహా గ్రామాల్లో వైద్య సేవలు అందాలంటే ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారానే సాధ్యం. ఈ కేంద్రాల ఆధ్వర్యంలోనే టీకాలు వేయడం..గర్భిణులకు వైద్యసేవలు.. ఆరోగ్యంగా ఉండేందుకు పాటించాల్సిన చర్యలపై అవగాహన కల్పించడం.. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు జరగాల్సి ఉంటుంది. అయితే చాలా వరకూ ఈ కేంద్రాలపై పర్యవేక్షణ ఉండదు. వీటిని పర్యవేక్షించాల్సిన ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు ఎప్పుడు వీటిని తనిఖీ చేసేందుకు వెళుతున్నారన్నది అంతుచిక్కని వ్యవహారమే.. కొందరు తరచూ వెళ్లినా. .కొందరు నిర్లక్ష్యం వహిస్తారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. నగర శివారులు సహా రంగారెడ్డి జిల్లా పరిధిలో మొత్తం 250 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. వీటిని సుమారు 150మంది పర్యవేక్షించాల్సి ఉంది.

సీజీజీ సహకారంతో యాప్..

సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఉపకేంద్రాల పనితీరు. .పర్యవేక్షక సిబ్బంది పనితీరును పర్యవేక్షించేందుకు ఒక యాప్‌ను రూపొందించారు. సిబ్బంది ఈ యాప్‌ను వినియోగించేలా ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆరోగ్యకేంద్రం పరిధిలో ఏ కార్యక్రమం నిర్వహించినా ఆ వివరాలు ఈ యాప్‌లో నమోదు చేయాలి. అలాగే కార్యక్రమానికి సంబంధించిన ఫొటో కూడా జత చేయాలి. జీపీఆర్ఎస్‌తో అనుసంధానం చేయడం వల్ల కార్యక్రమం ఎక్కడ జరిగిందన్నది తెలిసిపోతుంది. ఒక చోట జరిగిన కార్యక్రమ ఫొటోలు మరోచోట వినియోగించడానికి వీలుండదు. అలాగే సిబ్బంది కూడా పర్యవేక్షణకు వెళ్లకుండా వెళ్లినట్లుగా రికార్డులు రాసే పరిస్థితి



ఉండదు. ఉప కేంద్రానికి వెళ్లేప్పుడు పర్యటన వివరాలు నమోదు చేయాలి. ఆ తరవాత ఆ ఉపకేంద్రానికి వెళ్లిన తరవాత కూడా అక్కడ నుంచి ఫొటో ఇతర వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని వైద్యఆరోగ్య శాఖ అధికారి ఒకరు తెలిపారు. అలాగే గ్రామాల్లో ఎంతమందికి టీకాలు వేశారు..ఎంత మంది ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు..గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు తదితర వివరాలన్నీ ఇందులో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల జిల్లా రాష్ట్ర స్థాయిలో కూడా పర్యవేక్షించడానికి వీలుంటుందని చెపుతున్నారు. ఇప్పటికే వైద్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మందుల వినియోగం..ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు...ఇలా అన్నింటి పర్యవేక్షణకూ ఇప్పటికే సాంకేతికత వాడటం మొదలు పెట్టారు. ప్రతిస్థాయిలోనూ ఆన్‌లైన్ వినియోగం పెరగడం..యాప్‌లు అందుబాటులోకి వస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రులు..ఆరోగ్య ఉపకేంద్రాల్లో క్రమంగా వైద్యసేవలు మెరుగయ్యే వాతావరణం నెలకొంటోందని వైద్యవర్గాలు చెబుతున్నాయి. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రులకు రోగులు పెరుగుతుండటం కూడా ఇందుకు సాక్ష్యంగా చూపుతున్నారు.

ప్రతిభ

2017 క్రీడలు

15 జులై



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

29 అక్టోబరు



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్(స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి



హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.

1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనలో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహూరు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్‌ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీ హెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్



భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

30 మే



ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.

6 సెప్టెంబరు



ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

5 అక్టోబరు



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడిస్ అబాబాలో చర్చలు జరిపారు.

Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for 4. Take leave of 5. Supervision 6. Astonishment 7. Case of


A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.
3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.
4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.
5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.
6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.
7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో

Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

VOCABULARY



1. Expedite = Speed up. (వేగవంతం చేయడం)

Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).

Eg: The progress of the work on the bridge has slowed down.

2. Interrupt = To cause a break (అంతరాయం కలిగించడం).

Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).

Eg: They continued the programme without any interruption.

3. Sedentary = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)

Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).

Eg: A police constable's job is mobile.

4. Transparent = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).

Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).

Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. Adequate = Enough (చాలినంత)

Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).

Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

Wish strongly for something...

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something. Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.
6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.
7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.
8. Spotting errors means finding out the mistakes in a sentence.
9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.
10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of 3. Convinced of 4. Distinguish from 5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.
3. This is the same as No 2.
4. Make a difference (వ్యత్యాసం చూపడం).

Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

హాయ్! బుజ్జీ!!

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!



హాలీవుడ్ హీరో...

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.



జీవి కొంచెం... ఆయువు ఘనం!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కార్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!





కొత్త కొత్త చాక్లెట్!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.



గిరగిరా తిప్పేసింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.




ఎమోజీల సందడి..

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మెసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లాడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావభావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.



ఆకు కాదిది జీవి..

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.



పే...ద్ద ఫెర్రిస్ వీల్!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.



ఎంత పనిచేసింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

హామీల అమలుకు డిమాండ్

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అధికారంలోకి రాకముందు తెరాస ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మల్లేశం, జిల్లా కన్వీనర్ నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కేవల్ కిషన్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రజలు కోరుకున్న విధంగా స్వరాష్ట్రం ఏర్పడినా వారి కష్టాలు మాత్రం తీరలేదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, రెండు పడక గదుల ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అమలు కావడం లేదన్నారు. జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని, అర్హత ఉన్న తండాలను పంచాయతీలుగా మార్చాలని కోరారు. జిల్లాలో చాలా నెలలుగా రహదారుల మరమ్మతుల పేరిట రహదారులను తవ్వి పూడ్చకుండా వదిలివేయడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఇచ్చిన హామీలు అమలు చేయాలనే డిమాండ్‌తో వచ్చే నెల 1 నుంచి 10 వరకు సర్వే, 11, 12 తేదీల్లో తహసీల్దార్లకు వినతిపత్రాలు, 19న మండల కేంద్రాల్లో ధర్నాలు, 22న కలెక్టరేట్ ముట్టడి చేపట్టనున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో టీమాస్ బాధ్యులు భట్టి భూపతి, భాస్కర్, జైహిరోద్దీన్, మల్లేశం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీ-మాస్ నాయకులు

'వేడుకలకు దూరంగా ఉండాలి'

సిద్దిపేట అర్బన్: నేటి యువత భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం ఎలాంటి ఆలోచనలు చేయకుండా జనవరి 1న వేడుకలు చేసుకోవడం విచారకరమైన విషయమని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్ అన్నారు. సిద్దిపేటలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. భారతీయ సంస్కృతిని దెబ్బతీసే విధంగా కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జనవరిలో ప్రకృతిపరంగా ఎలాంటి మార్పు రాదని, వైజ్ఞానికంగా, ప్రకృతి సహజంగా, మానవాభివృద్ధికి ఆధారంగా ఉన్న ఉగాది రోజునే యువత నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు రాజారాం, నవీన్‌కుమార్, సాగర్‌రెడ్డి, నర్సింలు తదితరులు ఉన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 1:30, సా. 6:30, రా. 08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
★ డా. ఈటీవి (ఉ. 9:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాటిన్నీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల చాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

ZEE తెలుగు: **ఉదయం:** 06-30 టెలిషాపింగ్, 07-00 జీటియమ్- టెలిషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

Star Maa: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

GEMINI: **ఉదయం:** 06-30 టెలిషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: **ఉదయం:** 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, **మధ్యాహ్నం:** 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, **సాయంత్రం:** 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

STAR MOVIES: **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

PIX: **ఉదయం:** 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, **మధ్యాహ్నం:** 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, **సాయంత్రం:** 06-03 ది కరాటే కిడ్, **రాత్రి:** 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD: **ఉదయం:** 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, **మధ్యాహ్నం:** 01-35 హౌజ్‌ఫుల్ 2, **సాయంత్రం:** 05-00 సన్ ఆఫ్ సర్దార్, **రాత్రి:** 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వేరుశనగలో తిక్కా ఆకుమచ్చ తెగులు నివారణ
2. నాణ్యమైన బెల్లం తయారీ-అధిక బెల్లందిగుబడికి సూచనలు
3. పాలీహౌస్‌లో చామంతి సాగుతో లాభాలు పొందుతున్న రైతు దంపతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

రైతేరాజు

టొమాటోలో నులిపురుగుల నివారణ: డైకోఫాల్ 2 మి.లీ. నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే వ్యాధి కారకాలను నియంత్రించేందుకు.. నేలను ఒక నెల ముందు 37 శాతం ఫార్మాల్డిహైడ్‌తో సూక్ష్మజీవి రహితం (స్టెరిలైజేషన్) చేయాలి. మొజాయిక్ వైరస్ బారిన పడిన మొక్కలను వెంటనే పీకి కాల్చి వేయాలి.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వరినారు పెంపకంలో జాగ్రత్తలు



యాసంగి వరినారు పెంపకంలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త శంకర్ సూచించారు. యాసంగిలో నారుమడికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ముచేసి చదును చేసుకోవాలి. రెండు గుంటల నారుమడికి 2 క్వింటాళ్ల కోళ్ళ ఎరువు లేదా వర్మి కంపోస్ట్ వేసి కలియదున్నాలి. దీనివల్ల చలి వాతావరణంలో కూడా నారు ఎదుగుదల బాగా ఉంటుంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి 3 గ్రా. కార్బండాజిమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. తడి విత్తనానికి దంప నారుమడి అయితే లీటర్ నీటికి 1 గ్రా. కార్బండజిమ్ కలిపిన ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి ఒక రోజు మండె కట్టుకోవాలి. ఖరీఫ్‌లో పండించిన విత్తనాలను వెంటనే యాసంగిలో సాగు చేసే పక్షంలో, నిద్రావస్థను గమనించి విత్తుకోవాలి. నిద్రావస్థను తొలగించేందుకు లీటర్ నీటికి 6.6 మి.లీ. గాఢ నత్రికామ్లం కలిపిన ద్రావణంలో విత్తనాలను నానబెట్టాలి.

ఎరువుల యాజమాన్యం: రెండు గుంటల నారుమడికి 2 కిలోల నత్రజని చొప్పున.. కిలో విత్తనం చల్లే ముందు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు వేయాలి. 2 కిలోల భాస్వరం, కిలో పొటాష్‌నిచ్చే ఎరువులు దమ్ములోనే వేయాలి.

రాత్రి వేళ్లలో ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా ఉన్నప్పుడు.. నార్లు ఎర్రబడుతుంటాయి. దీనిని అధిగమించేందుకు వరి నారు మళ్ల పక్కన కర్రలు పాతి, పాలిథీన్ షీట్ లేదా ప్లాస్టిక్ సంచులతో కుట్టిన పట్టాలను రాత్రి వేళ కప్పి, ఉదయాన్నే తీసేయాలి. చలి ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడిలో రాత్రి వేళ నీరు నిండుగా ఉంచి, తెల్లవారుజామున తీసేసి కొత్త నీరు పెట్టాలి. యాసంగిలో కాండంతొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నారుదశ నుండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నారు తీయడానికి వారం రోజుల ముందు రెండు గుంటల నారుమడికి (200 చ.మీ.) కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు వేయాలి. ఈ చర్యల ద్వారా నారు చలి వాతావరణాన్ని తట్టుకొని, ఆరోగ్యంగా పెరిగి 25-30 రోజులలో, 3 ఆకులతో నాటు వేసే దశకు వస్తుంది. రబీలో జింక్ లోప లక్షణాలు కన్పిస్తే.. నివారణకు జింక్‌సల్ఫేట్ 2 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, త్రిపురారం

వ్యవసాయ పరిజ్ఞానం- క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం

2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు

3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్

4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి 2, 3 సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి
బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంట మార్పిడి చేయాలి
సి) లోతు దుక్కులు చేయాలి
డి) పంట విరామం పాటించాలి

5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
డి) బయోమ్యాగ్నిఫికేషన్

6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు బి) డిసెంబరు నుండి జనవరి సి) జనవరి నుండి మార్చి
డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు

7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంటకాలం
సి) చలికాలం డి) వేసవికాలం

8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ
డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం

9. అగాకర జాతి మొక్కల ప్రత్యుత్పత్తి ఎలా?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
డి) వీలును బట్టి అన్ని విధానాలలో

సమాధానాలు

1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి
6) బి 7) డి 8) బి 9) డి


కూర్పు: గొంటుముక్కల రామయ్య

సృజనాత్మకం... ప్రజోపయోగం

చేగుంట, న్యూస్‌టుడే: విద్యార్థులు సృజనకు పదును పెడుతున్నారు. సందర్భం వచ్చినపుడు వివిధ రకాల పరికరాలను తయారు చేస్తూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. చేగుంట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం సృజన టెక్నికల్ ఫెస్ట్-2017 నిర్వహించారు. ఇందులో చేగుంటతోపాటు జహీరాబాద్,

ఉత్సాహంగా టెక్ ఫెస్ట్

జోగిపేట, గజ్వేల్, గోమారం పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు. పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ప్రయోగాలు చేసి అబ్బురపరిచారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ ఫెస్ట్‌లో 11 పరికరాలు తయారు చేశారు. చేగుంట విద్యార్థులు తయారు చేసిన పరికరం ప్రథమ స్థానంలో, జహీరాబాద్ విద్యార్థులు తయారు చేసిన ప్రయోగం ద్వితీయస్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి.



డ్రోన్‌తో వ్యవ'సాయం'

- **నమూనా:** డ్రోన్‌తో మందులు పిచికారి చేయటం
- **కళాశాల:** జహీరాబాద్(రంజోల్) పాలిటెక్నిక్
- **విద్యార్థులు:** భానుప్రకాష్‌గౌడ్, శ్రీనివాస్, శశిధర్, ప్రకాష్

ఉపయోగాలు: ఈ విద్యార్థులు డ్రోన్ కెమెరాను తయారు చేశారు. దీంతో పొలానికి పురుగుల మందు పిచికారి చేయవచ్చు. ఆకాశం నుంచి సర్వే చేసేందుకు ఉపయోగపడుతుంది. పూర్తిగా రిమోట్‌తో పనిచేసేలా దీనిని విద్యార్థులు రూపొందించారు. రూ. 10 వేల ఖర్చుతో దీనిని రూపొందించి అబ్బురపరిచారు. ఈ ప్రయోగం ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.



సైకిల్‌తో విద్యుత్తు

- **నమూనా:** సైకిల్‌తో విద్యుత్తు ఉత్పత్తి
- **కళాశాల:** చేగుంట ప్రభుత్వ పాలిటెక్నిక్
- **విద్యార్థులు:** మాసుమ్‌పాషా, వెంకటేశ్, ఆనంద్‌చారి, జ్ఞానసత్య సాయి, రాజు, శివరామకృష్ణ

ఉపయోగాలు: సైకిల్ తొక్కడం మంచి వ్యాయామం. అలా ఓవైపు ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తూనే మరోవైపు దానిద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చని ఈ విద్యార్థులు నిరూపించారు. సైకిల్ తొక్కడం వల్ల ఉత్పత్తైన విద్యుత్తును అందులోనే అమర్చిన బ్యాటరీలకు పంపే ఏర్పాట్లు చేశారు. నిమిషానికి 10 వాట్స్ విద్యుత్తును తయారు చేయవచ్చని ప్రయోగం ద్వారా నిరూపించారు. అలాగే అలసట వచ్చినప్పుడు బ్యాటరీలో ఉన్న విద్యుత్తుతో సైకిల్ ముందుకు సాగటం దీని ప్రత్యేకత. ఈ ప్రయోగం ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైంది

ఇంధనం ఆదా

- **నమూనా:** హైడ్రాలిక్ రోబోటిక్ ఆర్మ్ ఫ్లూయిడ్స్ ఆపరేటింగ్
- **కళాశాల:** జోగిపేట పాలిటెక్నిక్
- **విద్యార్థులు:** సోహెల్, విక్రం, అంకిత్, యశ్వంత్

ఉపయోగం: ప్రస్తుతం జేసీబీలను మనుషులు నడుపుతున్నారు. దీనికి ఇంధనం కూడా ఎక్కువగా ఖర్చు అవుతుంది. అలాకాకుండా హైడ్రాలిక్ రోబోటిక్ ఆర్మ్ అనే ప్రయోగంతో ఫ్లూయిడ్స్‌ను ఉపయోగించి ఆపరేట్ చేయవచ్చు. దీనివల్ల ఇంధనం చాలా తక్కువగా అవుతుంది. ప్రస్తుతం ఈ విద్యార్థులు రూ. 1500 ఖర్చుతో తయారు చేసి ప్రదర్శించారు. దీనివల్ల ప్రమాదాలు కూడా జరగవు.



రేడియేటర్‌తో...

- **నమూనా:** ఏదైన వాహనం ఉంటే దానిద్వారా విద్యుత్తు ఉత్పత్తి
- **కళాశాల:** చేగుంట పాలిటెక్నిక్
- **విద్యార్థులు:** గణేష్, శివప్రసాద్, అనిల్, హర్ష, శివకృష్ణ

ఉపయోగం: ప్రస్తుతం నాలుగు చక్రాలు ఉన్న వాహనాలకు తప్పకుండా రేడియేటర్ ఉంటుంది. ఈ రేడియేటర్ వాహనం వెళ్లేకొద్ది వేడెక్కుతుంటుంది. ఈ వేడితో విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. రేడియేటర్ వద్దనే బ్యాటరీలను ఏర్పాటు చేయాలి. రేడియేటర్ నుంచి కనెక్షన్ ఇస్తే వాహనం నడిచేకొద్ది రేడియేటర్ నుంచి విద్యుత్తు ఉత్పత్తి అయి బ్యాటరీలోకి వెళుతుంది. దీనివల్ల ఎలాంటి ఖర్చు లేకుండా విద్యుత్తును తయారు చేసుకోచ్చు.





సూర్యకిరణాలతో స్వచ్ఛ జలాలు

- **నమూనా:** బోరు నీటికి సూర్యకిరణాలు అందేలా చూడడం
- **కళాశాల:** జహీరాబాద్ పాలిటెక్నిక్
- **విద్యార్థులు:** సలీం, కార్తీక్, సిరాజ్, శివశంకర్

ఉపయోగాలు: ప్రస్తుతం ఎక్కడ చూసినా బోరు నుంచి వచ్చే నీరే ప్రజలకు దిక్కు. గతంలో ప్రజలు వ్యవసాయబావులు, చెరువుల నీటిని తాగేవారు. రానురాను బావులు కనుమరుగయ్యాయి. చెరువుల నీటిని తాగటం లేదు. ఎక్కడ చూసినా బోరు నీరే వాడుతున్నారు. కాని ఈ నీటికి సూర్యకిరణాలు తాకటం లేదు. దీనివల్ల చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. బోరు నీటికి సూర్యకిరణాలు తాకేందుకుగాను యూవీ, యూఎఫ్ పరికరం ఎంతో ఉపయోగపడుతుంది. యూవీ పరికరం సూర్యకిరణాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ కిరణాలు వాటర్ ఫిల్టర్ ద్వారా నీటికి చేరతాయి. దీనివల్ల ఎలాంటి రసాయనాలు లేకుండా స్వచ్ఛమైన నీరు వస్తుంది.



చోదకుడు లేకుండా...

- **నమూనా:** ఆటోమేటిక్ గైడెడ్ సిస్టం
- **కశాశాల:** గజ్వేల్ పాలిటెక్నిక్
- **విద్యార్థులు:** భాస్కర్, సాయికుమార్, శశికిరణ్, జీవన్, రాకేష్

ఉపయోగం: పరిశ్రమల్లో పలు ప్రమాదాలు జరుగుతుంటాయి. పరిశ్రమల్లోకి ఎన్నో వాహనాలు వచ్చివెళ్తుంటాయి. అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలు తప్పవు. ఇలాంటిచోట డ్రైవర్ లేకుండానే వాహనాలు వెళ్లేందుకు ఈ ప్రయోగం ఉపయోగపడుతుంది. డ్రైవర్ లేకుండా ముందు ఏదైన వాహనం దూసుకొని వస్తుంటే దీనికి ఉన్న సెన్సార్‌తో ఆగిపోయేందుకు ఆస్కారం ఉంది. అలాగే పరిశ్రమల్లో సరకులను రవాణా చేయడానికి కూడా ఉపయోగించుకోవచ్చు.

జాతి వైరం మరచి.. స్నేహ బంధం

మనుషుల్లో మానవత్వం కనుమరుగవుతున్న వేళ జాతివైరమున్న మూగజీవాలు స్నేహంగా కలిసిపోయిన తీరు ఆకట్టుకుంటోంది. జాతి వైరాన్ని మరచి మార్జాలం, గ్రామ సింహం, వరాహం కలిసిపోయిన వైనం చిన్నశంకరంపేట మండల కేంద్రంలో కనిపించింది. సహజంగా జాతివైరంతో వెంటాడి ప్రాణాలు తీసే గ్రామసింహం, మార్జాలం (పిల్లి)తో స్నేహం చేస్తోంది. ఇవి రెండూ ఒకేచోట జీవనం సాగిస్తున్నాయి. మరోవైపు గ్రామ సింహాలు, వరాహాల మధ్య అనాదిగా జాతి వైరమున్న విషయం తెలిసిందే. ఇందుకు భిన్నంగా ఇక్కడ వరాహాలు (పందులు), గ్రామ సింహాలైన కుక్కలు కలిసి జీవిస్తూ మనుషులకు ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి.

–న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట



చిన్నశంకరంపేటలో ఆప్యాయంగా కుక్క, పిల్లి



పందిపై పడి గారాలు పోతున్న కుక్కపిల్లలు

ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీలు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర నాలుగో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. అండర్-10, అండర్-12, అండర్-14 విభాగాల్లో పరుగుపందెం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన 22 మంది వచ్చేనెల హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మధు తెలిపారు. కార్యక్రమంలో తపాలా శాఖ అధికారి నాగేశ్, పీఈటీలు సుజాత, రమేశ్ పాల్గొన్నారు.



విజేతలకు పతకాలు ఇస్తున్న బాధ్యులు

నర్సాపూర్

గ్యాస్ సమాచారం

శివ్వంపేట, న్యూస్‌టుడే: స్థానిక వెంకటరమణ భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో నమోదు చేసుకున్న వినియోగదారులకు 48 గంటల్లో గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. గ్యాస్ సరఫరాలో సమస్యలు ఉంటే 08458-258777, 9908083334 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పోటీ పరీక్షల్లో మేటి.. నీకెవ్వరు సాటి

- ప్రతిభను చాటుతున్న విద్యార్థిని
- లక్ష్య సాధనకు కృషి

న్యూస్‌టుడే, హత్నూర

సాధించాలన్న తపన, సంకల్పానికి.. సృజనాత్మకత తోడైతే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చు. విద్యకు సంబంధించిన ఏ పోటీ పరీక్ష నిర్వహించినా.. ఎంత మంది విద్యార్థులు పాల్గొన్నా.. ప్రాంతం ఏదైనా.. వేదిక ఎక్కడైనా.. ధైర్యంతో పోటీ తత్వాన్ని తట్టుకుని.. ప్రథమ స్థానంలో నిలుస్తూ.. ప్రత్యేకతను చాటుకునే విద్యార్థులు ఎందరో. అలాంటి కోవకు చెందిన షిఫా తరున్నుమ్ అనే విద్యార్థిని బాల్యం నుంచే అనేక పోటీ పరీక్షల్లో చురుకుగా పాల్గొంటూ సృజనశీలితో చదువుల్లో చక్కగా రాణిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపుకు విశేషంగా కృషి చేస్తోంది. మండలంలో ఓ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే పలు పోటీ పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొని వరుసగా సత్తాచాటుతూ.. అందరి దృష్టిని ఆకర్శిస్తోంది. విద్యావేత్తల చేతుల మీదుగా నగదు పురస్కారాలు, సన్మానాలు అందుకుంటూ నేటి విద్యార్థి లోకంలో మేటిగా నిలుస్తోంది.

హత్నూర మండలం నవాబుపేట గ్రామానికి చెందిన మహమ్మద్ అన్వర్ హుస్సేన్, సమీనా సుల్తానా దంపతులకు కూతురు షిఫా తరున్నుమ్. మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని డాన్‌బాస్కో ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. చదువును అమితంగా ఇష్టపడుతున్న ఆమె చిన్నప్పటి నుంచి ప్రతిభతో రాణిస్తోంది. చదువుల్లో ఉషారుగా ఉంటూ ప్రతి తరగతిలోనూ ప్రతి సబ్జెక్టులోనూ అందరికంటే ఎక్కువగా చదువుతూ మంచి మార్కులతో ఉత్తీర్ణతను సాధిస్తూ వస్తోంది. అమ్మాయిలోని ప్రతిభా పాటవాలను గుర్తించిన తల్లిదండ్రులు మరింత వెన్నుతట్టి ప్రోత్సహిస్తుండటంతో అవకాశాలను అందిపుచ్చుకుంటూ చదువుల్లో ముందుకు దూసుకెళ్తోంది.



ప్రశంసా పత్రం అందుకుంటున్న షిఫాతరున్నుమ్

2600 మందిలో మేటిగా..

హత్నూర మండలం తుర్కలఖానాపూర్ గ్రామ శివారుల్లో ఉన్న రత్నపురి విద్యా సంస్థల యాజమాన్యం ప్రతి సంవత్సరం విద్యార్థులకు తాము చదువుతున్న తరగతులకు సంబంధించిన పోటీ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను వెలికి తీసే ప్రక్రియ చేపడుతోంది. 2016 సంవత్సరంలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉమ్మడి మెదక్ జిల్లాల పరిధిలోని 210 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 2700 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. తొలిసారిగా పోటీల్లో పాల్గొన్న షిఫాతరున్నుమ్ 9వ తరగతి విభాగంలో చక్కని ప్రతిభతో రెండో స్థానం సాధించి రూ.3 వేలు నగదును సొంతం చేసుకుంది. 2017లో డిసెంబర్‌లో అదే కళాశాలలో ఇదే తరహాలో పోటీ పరీక్షలు నిర్వహించగా 10వ తరగతి చదువుతున్న షిఫా తరున్నుమ్ రెండో సారి పోటీల్లో పాల్గొంది. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో వివిధ పాఠశాలలకు చెందిన 2600 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో కూడా ఆమె చక్కని ప్రతిభను కనబర్చి తృతీయ స్థానంలో నిలిచింది. ప్రశంసా పత్రంతో పాటు రూ.7 వేల నగదును అందుకుని అందరిలో మేటిగా నిలిచింది.

ఐఏఎస్ కావాలన్నదే లక్ష్యం



షిఫాతరున్నమ్, విద్యార్థి

ఐఏఎస్ కావాలన్నదే నా లక్ష్యం. లక్ష్య సాధన కోసం చదువుల్లో నిరంతరం సాధన చేస్తున్నాను. పోటీ పరీక్షల్లో పాల్గొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటున్న. అమ్మనాన్నల సహకారం సంపూర్తిగా ఉంది. ప్రతిభతో నా కలను సాకారం చేసుకుంటా.

చెకుముఖిలో జిల్లాలో రెండో స్థానం..

2016లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాల పరిధిలో విద్యార్థులకు సమాజంలో చదువు యొక్క పాత్ర అనే అంశంపై పాఠశాల స్థాయిలో చెకుముఖి పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలకు ఒకే సమయంలో వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల తరపున పాల్గొన్న షిఫా తరున్నుమ్ పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబర్చి విజయం సొంతం చేసుకుంది. మండలం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతిభతో అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా స్థాయిలో అదే స్ఫూర్తిని కనబర్చి రెండవ స్థానాన్ని కైవసం చేసుకుని విద్యా కుసుమంగా అగ్ర స్థానంలో నిలిచింది. విద్యాపరంగా జిల్లాలో ఎక్కడ ఎలాంటి పోటీలు నిర్వహించినా ఉత్సాహంగా పాల్గొంటూ ప్రత్యేకతను చాటుకోవడంలో తనకు తానే సాటిగా నిలుస్తోంది.

తాగునీటి సౌకర్యం కల్పించాలి



తాగునీటి సీసాలతో విద్యార్థులు

చిలప్‌చెడ్: మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లోని ప్రాథమిక పాఠశాలలో తాగునీటి ఎద్దడితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు వాపోయారు. విద్యా సంవత్సరం ప్రారంభం మొదలుకొని పాఠశాలలో తాగు నీటి ఎద్దడితోనే కొనసాగుతోందని అన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సైతం పలుమార్లు సంబంధిత అధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని తెలిపారు. భోజన సమయంలో ఇంటి వద్దకు వెళ్లి సీసాలో నీటిని తెచ్చుకుంటున్నారని, దీంతో సమయానికి విద్యార్థులు భోజనం చేయలేకపోతున్నారని అన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



చిన్నచింతకుంటలో టీకాలు వేస్తున్న జెవీవో

సదాశివపల్లి, ధర్మాసాగర్, కౌడిపల్లి: గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు వేయించాలని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ విజయలక్ష్మీ సూచించారు. మండల పరిధిలోని సదాశివపల్లి, పాంపల్లి, బూర్గుగడ్డ, ధర్మాసాగర్ గ్రామాల్లో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ గ్రామాలకు వెళ్లి టీకాలను వేస్తున్నట్లుగా పేర్కొన్నారు. రైతులు తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రైతన్నలు పూర్తిగా సహకరించాలని కోరారు. సదాశివపల్లి సర్పంచి నర్సింగ్‌రావు, సిబ్బంది వాహిదాబేగం, కృష్ణ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్: రైతులు తమ వద్ద ఉన్న పశువులకు తప్పనిసరిగా గాలికుంటు టీకాలు వేయించాలని జేవీవో జాణయ్య అన్నారు. మండంలోని చిన్నచింతకుంట గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను శనివారం వేశారు. సూచించిన రోజులలో పశువులను ఇంటి వద్దనే ఉంచాలన్నారు. గ్రామంలో 604 పశువులకు టీకాలు వేయడం జరిగిందని చెప్పారు. జేవీవో కృష్ణమూర్తి, సిబ్బంది ఇబ్రహీం, కీర్తి, చెన్నయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

పింఛన్ కోసం పడిగాపులు



కొల్చారంలో పింఛన్ కోసం వేచివున్న వృద్ధులు

కొల్చారం: పింఛన్ కోసం వృద్ధులు పడిగాపులు పడుతున్నారు. మండల పరిధిలోని పైతర గ్రామంలో పంచాయతీ వద్ద పింఛన్ పంపిణీ చేస్తున్నారు. పల్లె సమగ్ర సేవా కేంద్రాల ద్వారా వేలి ముద్రలు తీసుకుని పింఛన్ ఇస్తుండడంతో సిగ్నల్స్ అందక నిర్వాహకులు, పింఛన్‌దారులు నానావస్థలు పడుతున్నారు. పింఛన్ కోసం ఉదయమే కేంద్రం వద్దకు చేరుకుని ఆధార్ కార్డులను వరుసలో పెట్టి వేచి ఉన్నా సిగ్నల్స్ సమస్యతో ఒక్కొక్కరికి 30 నిమిషాల సమయం పడుతుందని, దీంతో కొంది మందికి మాత్రమే పింఛన్ పంపిణీ చేస్తున్నామని నిర్వాహకులు అంటున్నారు. తిండి తిప్పలుమాని ఇక్కడే ఉన్నామని పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య ఒక పైతరలోనే కాదు ప్రతి చోటా ఉంది.

కౌడిపల్లి: తపాలా కార్యాలయం వద్ద శనివారం ఆసరా పింఛన్ల కోసం వృద్ధులు అవస్థలు పడ్డారు. మండల పరిధిలోని మహ్మద్‌నగర్, కన్నారం గ్రామాలకు చెందిన వృద్ధులు పింఛన్ల డబ్బుల కోసం కౌడిపల్లికి తరలివచ్చారు. గ్రామంలోనే ఇవ్వాల్సిన పింఛన్లను కౌడిపల్లిలో ఇవ్వడం వల్ల వృద్ధులు నానాపాట్లు పడ్డారు. బయోమెట్రిక్ పద్ధతి ద్వారా తపాలా సిబ్బంది పింఛన్లను చెల్లిస్తున్నారు. గ్రామంలోనే పింఛన్లను పంపిణీ చేయాలని వృద్ధులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత సిబ్బందిని వివరణ కోరగా గ్రామంలో సిగ్నల్స్ అందకపోవడం వల్ల కౌడిపల్లిలో పంపిణీ చేస్తున్నామన్నారు.

చాకరిమెట్లలో భక్తుల పూజలు

చాకరిమెట్ల, చిన్నగొట్టిముక్ల, శివ్వంపేట: మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామం చాకరిమెట్లలో ప్రసిద్ధి చెందిన శ్రీ సహకార ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలతో సందడి నెలకొంది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి అభిషేకాలు, కుంకుమార్చనలు చేసి వాహన పూజలు నిర్వహించారు. శ్రీ సత్యనారాయణ స్వామి మండపంలో సత్యనారాయణ స్వామి విగ్రహం ముందు భక్తులు విశేష సంఖ్యలో సామూహిక వ్రతాలు నిర్వహించారు. భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ ఆంజనేయశర్మ, ఆలయ ప్రధాన పూజారి, ధర్మకర్త దేవదత్త శర్మ, ప్రభురాజ శర్మ, దేవీప్రసాద్ శర్మలు పూజలు నిర్వహించారు.



పూజలో పాల్గొన్న భక్తులు

నేటి నుంచి గొల్లపల్లి జాతర

నర్సాపూర్ రూరల్: మండలంలో గొల్లపల్లి గ్రామంలో శ్రీ శివపంచాయతన సహిత కేతకిభ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవము ఆదివారం ప్రారంభమవుతుందని నిర్వాహకులు, గౌడసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తెలిపారు. ఉదయం ప్రత్యేక పూజల అనంతరం అభిషేకం గంగకు వెళ్లడం ఉంటాయన్నారు. సోమవారం సామూహిక ఘటాభిషేకం, గండ దీపాలు, దేవునిలగ్నం, అగ్నిగుండాలు, బోనాల ఊరేగింపు, మంగళవారం గురుపూజ, గోపూజ వంటి కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ నిర్వహించే పూజా కార్యక్రమాలకు పలువురు రాష్ట్ర మంత్రులు వస్తున్నట్లు చెప్పారు.

నర్సాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా హరిప్రసాద్‌శర్మ



నర్సాపూర్: బ్రాహ్మణ సంఘం నర్సాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా స్థానికుడైన గౌడిచర్ల హరిప్రసాద్‌శర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందుకు సంబంధించిన ఎన్నికలు నర్సాపూర్‌లోని ప్రగతి జూనియర్ కళాశాలలో నిర్వహించామని జిల్లా అధ్యక్షులు మధుశ్రీ శనివారం విలేకరులకు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఉమాశంకర్‌శర్మ, జయదేవాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా మాణిక్‌శర్మ, సహాయ కార్యదర్శులుగా దిలీప్‌శర్మ, గోపాలకృష్ణ, కోశాధికారిగా ప్రమోద్‌కుమార్, సభ్యులుగా నర్సింహారావు, అనిల్‌శర్మ, రాజేశ్వర్‌శర్మ, దేవీప్రసాద్‌శర్మ, వంశీకృష్ణ తదితరులు ఎన్నికైనట్లు చెప్పారు.

ముమ్మరంగా ప్రజారోగ్య సర్వే

బండపోసానిపల్లి, వెల్దుర్తి: తెలంగాణ వ్యాప్తంగా ప్రజలందరి ఆరోగ్య సమాచారం సేకరించే ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా ఫోటోలు, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ సేకరించే కార్యక్రమాన్ని వైద్య, అరోగ్యశాఖ ప్రారంభించింది. గ్రామ గ్రామాన ఏఎన్‌ఎంలను పంపి వారికి ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌ల ద్వారా ప్రజల వివరాలు సేకరిస్తున్నారు. ఈ సమాచారం ద్వారా వైద్య అరోగ్యశాఖ వైద్యులు, సిబ్బంది ప్రజల అరోగ్య సమాచారం సేకరించి రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధ సమస్యలు, క్యాన్సర్, టీబీ, ఇతర వ్యాధులకు చెందిన రోగులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా చికిత్స అందించడానికి ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేయనుందని దీని కోసమే తాము గ్రామ గ్రామాన తిరిగి వివరాలు సేకరిస్తున్నామని ఏఎన్‌ఎంలు తెలిపారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

చిలప్‌చెడ్: ఏకీకృత జిల్లా విద్యా సమాచార విధానం(యూడైస్) బృందం ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని సోమక్కపేట బట్టుతండా, సామ్లతండా, జగ్గంపేటలోని నవభారతి ప్రైవేట్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు పాఠశాలల్లో గతంలో సమర్పించిన యూడైస్ పత్రాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు సంబంధించిన వివిధ సౌకర్యాలను పరిశీలించామని అన్నారు. పాఠశాలల్లో భవన నిర్మాణ పనులు, ఉపాధ్యాయుల కొరత, పాఠ్యపుస్తకాలు, ఏకరూపదుస్తుల పలు అంశాలపై సమగ్ర విచారణ జరిపి పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు వారు తెలిపారు. అధికారులు తిరుపతిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మహేష్, శ్రీకాంత్, తులసిరావు తదితరులు ఉన్నారు.

ఉచిత యోగ తరగతులు

నర్సాపూర్: నర్సాపూర్‌లో మణికొండ కల్యాణ మండపంలో ఈ నెల 31 ఆదివారం నుంచి ఉచిత ధ్యాన వైద్య యోగ తరగతులు ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు సూరి గురూజీ తెలిపారు. సత్యసాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో, భిక్షమయ్య గురూజీ ఆశీస్సులతో నిర్వహిస్తున్న ఈ యోగ తరగతుల్లో అమృత ఆహారం ఉచితంగా ఇస్తామన్నారు. ఈ తరగతులు పది రోజులపాటు కొనసాగుతాయని చెప్పారు. వీటిని ఉపయోగించుకోవాలన్నారు.

నర్సాపూర్



అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

శివ్వంపేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా మద్యం తాగి అల్లర్లు చేస్తే చర్యలు తప్పవని శివ్వంపేట ఏఎస్సై మాణయ్య తెలిపారు. శనివారం పలు గ్రామాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాలలో అనుమానాస్పద స్థితిలో తిరిగే వ్యక్తులపై పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

ముగిసిన రెండో విడత గ్రామసభలు


నర్సాపూర్‌లో రైతులకు 1-బీలను అందిస్తున్న రాజమణి


కొల్చారంలో...

నర్సాపూర్: రైతుల సేవలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని జడ్పీ అధ్యక్షురాలు రాజమణి అన్నారు. నర్సాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన రెండో విడత భూ దస్త్రాల ప్రక్షాళన గ్రామసభలో శనివారం ఆమె పాల్గొని ప్రసంగించారు. రైతుల కోసం ప్రభుత్వం ఏడాదిలో రెండు పంటలకు ఎకరాకు నాలుగు వేల చొప్పున అందజేయనుందని తెలిపారు. ఇందుకోసం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. అర్హులకు న్యాయం చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. తహసీల్దార్ మనోహరచక్రవర్తి, ఆర్ఐ ప్రభాకర్, వీఆర్వో గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ దస్త్రాల ప్రక్షాళనతో రైతుల భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తహసీల్దార్ రమేశ్ అన్నారు. శనివారం కొల్చారంతోపాటు రంగంపేట, పైతర, యెనగండ్ల, అంసానిపల్లి గ్రామాలలో రెండో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రైతుల భూ సమస్యలు పరిశీలించి పూర్తిగా సవరించిన 1-బీ పత్రాలను సంబంధిత రైతులకు అందజేశారు. ఇందులో ప్రధానంగా ఫౌతి మార్పిడి, మ్యూటేషన్, విస్తీర్ణంలో తేడాలు, ఇంటి పేరు, పేరులో తప్పులు వంటి సమస్యలను పరిష్కరించి రైతులకు అప్పగించారు. జిల్లా ఎంపీటీసీల ఫోరం జాయింట్ సెక్రటరీ చంద్రశేకర్ రెడ్డి, తహసీల్దార్ రవికుమార్, ఎమ్మార్సై రాము, వీఆర్వోలు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్: రెవెన్యూ సమస్యలు లేకుండా ప్రభుత్వం భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం చేపట్టిందని ఉప తహసీల్దార్ పెంటయ్య అన్నారు. శనివారం మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలో రెండో విడత రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దాదాపుగా అన్ని గ్రామాలలో ప్రక్షాళన పూర్తయిందన్నారు. వీఆర్వో సాయిలు, అశోక్ గ్రామస్థులు భిక్షపతిగౌడ్, యాదయ్య, సుధాకర్‌చారి ఉన్నారు.

శివ్వంపేట: జనవరి 26 నుంచి కొత్త పట్టా పాసుపుస్తకాలు, 1బీలు పంపిణీ చేస్తామని జిల్లా సంయుక్త పాలనాధికారి నాగేశ్ తెలిపారు. శనివారం శివ్వంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి నర్సాపూర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు, శివ్వంపేట తహసీల్దార్ యూనుస్‌తో పలు అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టా పాసుపుస్తకాలు కొత్తగా సాంకేతికతో తయారు చేసినవి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 10 నుంచి 15 శాతం భూమి విస్తీర్ణం పెరిగినట్లు గుర్తించామన్నారు. జిల్లాలో పార్ట్-బీలో 6 శాతం భూములు చేర్చామని తెలిపారు. అటవీ శాఖ నోటిఫికేషన్ వచ్చిన భూములలో అసైన్డ్ చేసి ఉన్నా అవి రద్దు చేసే అవసరం ఉంటుందన్నారు. అన్ని గ్రామాలలో దస్త్రాలు సవరించి పంపిణీ చేయడం జరిగిందన్నారు.

కొల్చారం: జనవరి 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపీడీవో వామన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 2న అంసానిపల్లి, అప్పాజిపల్లి, పోతంశెట్టిపల్లి, పైతరలో, 3న సంగాయిపేట, వరిగుంతం గ్రామాల్లో గ్రామసభలు ఉంటాయని అన్నారు. అలాగే 4వ తేదీన కిష్టాపూర్, పోతిరెడ్డిపల్లి, రంగంపేటలో, 5న కోనాపూర్, కొంగోడు, ఏటిగడ్డ మందాపూర్‌లో, చివరగా 6న చిన్నఘనపూర్, రాంపూర్‌లో గ్రామసభలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తామని తెలిపారు. పలువురు మండల స్థాయి అధికారులు సూపర్ వైజర్లుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.

తహసీల్ కార్యాలయాన్ని సందర్శించిన జేసీ

నర్సాపూర్: నర్సాపూర్‌లోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా సంయుక్త పాలనాధికారి నగేశ్ శనివారం సందర్శించారు. భూ దస్త్రాల ప్రక్షాళన రెండో విడత గ్రామసభల నిర్వహణ వివరాలను తహసీల్దార్ మనోహరచక్రవర్తిని అడిగి తెలుసుకున్నారు. నివేదికలను పరిశీలించారు. వన్‌బీ ప్రొసిడింగ్స్‌ను తయారు చేసిన తీరును గమనించారు. సవరణలు, భూముల, ఖాతాల వివరాలపై ఆరా తీశారు. గ్రామసభల తుది నివేదిక గూర్చి అడిగారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ఐ ప్రభాకర్, వీఆర్వో గణేశ్ తదితరులున్నారు.

నవాబ్‌పేట, చండి, శివ్వంపేట: మండలంలోని పలు గ్రామాలలో భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమంలో సవరించిన దస్త్రాలను శనివారం రెండో గ్రామసభలు ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. మండలంలోని శివ్వంపేట, గోమారం, నవాబ్‌పేట, ఎదుల్లాపూర్, చండి తదితర గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్, తహసీల్దార్ యూనుస్, ఉప తహసీల్దార్ నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


శివ్వంపేటలో మట్లాడుతున్న జేసీ నాగేశ్


నవాబ్‌పేటలో...

గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలి


సభకు తరలివెళ్తున్న గంగపుత్రులు

వెల్దుర్తి: గజ్వేల్‌లో శనివారం నిర్వహించిన గంగపుత్ర కేక సభకు వెల్దుర్తి నుంచి గంగపుత్రులు వందలాదిగా తరలివెళ్లారు. వాహనాల్లో తరలిన గంగపుత్రులు ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం వెల్దుర్తి గ్రామ పంచాయతీ అధ్యక్షుడు పరమేశ్వర్, కార్యదర్శి నగేష్‌లు మాట్లాడుతూ గంగపుత్రులకు నష్టం కలిగిస్తున్న జీవో-6ను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని, 50 ఏళ్లు నిండిన గంగపుత్రులందరికి నెలకు రూ.2 వేల పింఛన్ ఇవ్వాలని, అర్హులకు రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేయాలని, ప్రతి మండల కేంద్రంలో చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కోశాధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చిలప్‌చెడ్: మండల ముదిరాజ్ సంఘం యువత విభాగం మండలాధ్యక్షుడిగా చండూర్ గ్రామానికి చెందిన ముకుంద నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు దిగంబర్‌రావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లోని ముదిరాజ్ భవనంలో మండల ముదిరాజ్ యువత కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, శేఖర్, భూపాల్, పి.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా విఠల్, సహాయ కార్యదర్శిగా మురళి, కార్యదర్శులుగా నర్సింలు, సతీష్, కోషాధికారిగా నగేష్, కార్యవర్గ సభ్యులుగా అనిల్‌కుమార్, భిక్షపతి, నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు దిగంబర్‌రావు తెలిపారు.

కిశోర బాలికల వివరాల సేకరణ

కౌడిపల్లి: కేంద్రాల వారిగా కిశోర బాలికల వివరాలను సేకరించాలని మండల ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు అంజమ్మ సూచించారు. శనివారం కౌడిపల్లిలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాల వారిగా 11-18 సంవత్సరాల లోపు బాలికల వివరాలను తీసుకోవాలని సూచించారు. ఎంత మంది బడికి వెళ్తున్నారనే సమాచారం కూడా ఉండాలన్నారు. మూడు నెలలకొకసారి పరిశీలనకు సంబంధించిన నివేదికలను సమర్పించాలన్నారు. కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి కీలకం

గోమారం, శివ్వంపేట: సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైందని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్ అన్నారు. శివ్వంపేట మండలం గోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలు అంజలి ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా శనివారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంజలి దంపతులను ఘనంగా సన్మానించి ఆమె అందించిన సేవలను గుర్తు చేశారు. ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మాణయ్య, మండల అధ్యక్షుడు వీరేశం, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు సుదర్శన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గౌడభవన్‌కు నిధులు మంజూరు

నర్సాపూర్: నర్సాపూర్‌లో గౌడ సంక్షేమ భవనం నిర్మాణంకు రూ.40 లక్షల నిధులు రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు కేటాయించినట్లు గౌడ ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్‌గౌడ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇవి సరిపోకుంటే మరో రూ.40 లక్షల నిధులు కేటాయించడానికి కూడా హామీ ఇచ్చారన్నారు. గీత కార్మికులకు వృత్తి అవసరాల కోసం అధునాతన యంత్రాలను అందుబాటులోకి తెచ్చి పంపిణీ చేస్తామని మంత్రి పద్మారావు ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

అనుమతి లేకుండా బోర్లు వేస్తే చర్యలు


బోర్‌ను మూసివేస్తున్న అధికారులు

కూకుట్లపల్లి, కౌడిపల్లి: అనుమతి లేకుండా బోర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కౌడిపల్లి తహసీల్దార్ శ్రీశైలం హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని కూకుట్లపల్లి గ్రామ శివారులో అనుమతి లేకుండా వేసిన పాత్‌లోత్ శంకర్, కిషన్‌లకు చెందిన రెండు బోర్లను సీజ్ చేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బోర్ల కోసం రైతులు కచ్చితంగా అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా బోర్లు వేస్తే యజమానులకు రూ.లక్ష వరకు జరిమానా విధిస్తామన్నారు. అలాగే బోర్లను వేసుకున్న రైతులపై చట్ట ప్రకారంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిర్ధవార్ మదన్‌మోహన్, గ్రామ రెవెన్యూ అధికారి సోమరాజులు ఉన్నారు.

గోడపత్రిక విడుదల


విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

శివ్వంపేట: సీపీఎస్ రద్దు కోరుతూ వచ్చే నెల 7న గజ్వేల్‌లో తలపెట్టిన ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని కోరుతూ శివ్వంపేటలో అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు గోడపత్రికను ఆవిష్కరించారు. మండల టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల శాఖ ఆధ్వర్యంలో శివ్వంపేట ఎంపీడీవో నవీన్‌కుమార్ చేతుల మీదుగా గోడపత్రిక విడుదల చేశారు. సంఘం మండల అధ్యక్షుడు కమ్మరి రవికుమార్, నర్సాపూర్ కన్వీనర్ శివశంకర్, జిల్లా కార్యదర్శి ప్రకాశ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు గంగాల రమేశ్, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, సీపీఎస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక

నర్సాపూర్ రూరల్: మండలంలోని జక్కపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మీ, వ్యాయామ ఉపాధ్యాయుడు అశోక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రమైన మెదక్‌లో ఎంపికలు నిర్వహించారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు అండర్-14 విభాగంలో షాట్‌పుట్ మహేష్ మొదటిస్థానం, పరుగు పందెంలో గణేశ్ రెండో స్థానం, బాలికల విభాగంలో పరుగు పందెంలో ప్రవళిక, లాంగ్ జంప్ హరిత మూడవ స్థానం, అండర్-10 విభాగంలో పరుగు పందెంలో సాయిపవన్‌చారి మొదటిస్థానంలో నిలిచారని తెలిపారు. వీరు జనవరి 8, 9 తేదీలలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.